
నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 15 మార్చి 2023



ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచండి: సీపీ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సీపీ ఎన్. శ్వేత అన్నారు. మంగళవారం సిద్దిపేట, గజ్వేల్ డివిజన్ పోలీస్ అధికారులతో సీపీ ఆఫీస్‌లో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను తగ్గించే విధంగా అధికారులు సిబ్బంది చొరవ చూపాలని, 2021, 2022 పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, గజ్వేల్ ఎసిపీ రమేష్, సిద్దిపేట ఎసిపీ దేవారెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, సీఐ లు జానకిరామ్ రెడ్డి, వీరాప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, కమలాకర్, తిరుపతి, రామకృష్ణ, రవికుమార్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ టీవీ మైంటనెన్స్ రిపేరు శిక్షణ ప్రారంభం

గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో సిద్దిపేట జిల్లా గ్రామీణ నిరుద్యోగ యువకులకు కోటిలింగాల టెంపుల్ అవరణలో సీసీ టీవీ మైంటనెన్స్ రిపేరు శిక్షణను సీపీ ఎన్.శ్వేత మంగళవారం ప్రారంభించారు. యువకులకు ఈ రంగంలో నైపుణ్యం ఉండాలనే ఉద్దేశంతో ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సంస్థ డైరెక్టర్ రాజలింగం, ఫ్యాకల్టీ నాగరాజు, నజీం, సీసీటీవీ కెమెరాల శిక్షకుడు సురేష్, స్వప్న, కృష్ణవేణి పాల్గొన్నారు.

గూడుచెదిరిన కుటుంబానికి ఆసరా



నవ తెలంగాణ-రాయపోల్

రాయపోల్ మండలం సయ్యద్‌నగర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో పూరి గుడిసె కాలిపోవడంతో రోడ్డున పడ్డ కుటుంబాన్ని మంగళవారం సామాజిక ప్రజా సేవకురాలు, ఇందుప్రియాల్ అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తానా ఉమర్ పరామర్శించారు. నిత్యావసర సరుకులు, బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. మానవతావాదులు ఎవరైనా ఆదుకొని వారికి భరోసానివ్వాలన్నారు. కార్యక్రమంలో సయ్యద్ నగర్ ఇంచార్జ్ సర్పంచ్ మౌలాన, ఉప సర్పంచ్ బాబు, సామాజిక ప్రజా సేవకులు మహమ్మద్ ఉమర్, గ్రామస్తులు గౌస్, అబ్బాస్, అప్సర్, మహబూబ్, షాదుల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించాలి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత



నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత మాట్లాడుతూ దేశాభివద్ధి కోసం మహిళా మణులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా నేటికీ మహిళలు వివక్షతకు గురవుతున్నారన్నారు. లైంగికదాడులు రోజురోజుకూ పెరుగుతున్నా.. అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైతున్నాయన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి పనిచేస్తున్నా.. కనీస వేతనాలు లేవని చట్టపరమైన సౌకర్యాలు ఉద్యోగ భద్రతకు నోచుకోలేని పరిస్థితి ఉందన్నారు. తమ హక్కుల కోసం మహిళలందరూ సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పీ. మంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు శశికళ, వివిధ ప్రజా సంఘాల నాయకులు రజిత జరీనా ఎల్లమ్మ లక్ష్మి నాగరాణి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-తొగుట



ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ఏర్పాటు పూర్త య్యాయని చీఫ్ సూపర్ ఇండెంట్ రామవత్ శంకర్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతాయని తెలిపారు.మొద టి సంవత్సరం 190 మంది విద్యార్థులు హాజరు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ అధికారి పర్శరాములు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో తోడు ఉండటమే స్నేహానికి నిదర్శనం

నవ తెలంగాణ రాయపోల్



స్నేహితులంటే కలిసి తిరగడం చదువుకోవడమే కాదు స్నేహితులు, స్నేహితుల కుటుంబాలు కష్టాలలో ఉన్నప్పుడు మేమున్నామంటూ చేయూతనివ్వడమే నిజమైన స్నేహానికి నిదర్శనం. రాయపోల్ పదో తరగతి 2004- 2005 బ్యాచ్ కి చెందిన స్నేహితులలో ఒకరైన రాయపోల్ గ్రామానికి చెందిన గూని ఆంజనేయులు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మంగళవారం స్నేహితులు ఆంజనేయులు భార్య శ్యామల, కూతురు ద్విజశ్రీ మీద రూ.50 వేలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ (స్థిర నిధి) చేశారు. ఆంజనేయులుకు భార్య శ్యామల ఇద్దరు కూతుర్లు ఉన్నారు. వీరిది అసలే నిరుపేద కుటుంబం తండ్రి లేని ఇద్దరు చిన్న ఆడపిల్లలతో బ్రతుకు పోరాటం సాగించడం శ్యామలకు తలకు మించిన భారంగా మారింది.వారికి ఇక ముందు కూడా చేదోడు వాదోడుగా ఉంటామని మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ 2004-2005 బ్యాచ్ స్నేహితులు పుట్ట రాజు, నవీన్ గౌడ్, స్వామి, యాదగిరి,రాజు గౌడ్, పి. కనకయ్య, కె.వి కనకయ్య, ఎస్.కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష

నవతెలంగాణ-నంగునూరు

మద్యానికి బానిసై డబ్బుల కోసం కన్నతల్లినే కడతేర్చేందుంకు ప్రయత్నించిన నిందితుడికి కోర్టు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు సిద్దిపేట రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు. నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన బండి తిరుపతి(25) తాగుడుకు బానిసై భార్యను వేధించడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. డబ్బుల కోసం 31 జూలై 2021న తల్లి సారవ్వను అడిగారు. తాను ఇవ్వనని అనడంతో ఇంటి ముందు గల సీసీ రోడ్డుపై ఆమెపై కత్తితో దాడి చేసి మెడ వెనుక, వీపులో, ఛాతిపై , ఇతర చోట్ల నరికినాడు. గ్రామ సర్పంచి తిప్పని రమేష్ ఫిర్యాదు మేరకు రాజగోపాలపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, పోలీసులు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రక్తమడుగులో పడి ఉన్న సరవ్వను 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. నిందితుడు తిరుపతి పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. మంగళవారం సిద్దిపేట అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి స్వాతి రెడ్డి ఇరువురి వాదనలు విన్న తర్వాత నిందితుడిపై నేరం రుజువు అవడంతో తిరుపతికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణ తన వాదన వినిపించారు. నిందితుడికి శిక్ష పడేలా కోర్టు కానిస్టేబుల్ రవి, లైజెనింగ్ ఎస్ఐ శ్రీరామ్, ఎస్ఐ స్వామిదాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు, సహకరించారన్నారు. పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత కేసు ఇన్వెస్టిగేషన్ చేసి శిక్షపడేలా సహకరించిన అధికారులను అభినందించారు. త్వరలో రివార్డులు అందజేస్తారని తెలిపారు

వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణం

నవతెలంగాణ ములుగు



ములుగు మండలంలోని బండ మైలారం గ్రామంలో సోమవారం శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా బూరం గణేష్ యాదవ్ పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే కల్యాణ మహోత్సవంలో పాల్గొనటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రాజలు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు.

సీసీ పర్యవేక్షణలో..

నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- ఉమ్మడి జిల్లాలో 71899 మంది విద్యార్థులు
- మూడు జిల్లాల్లో 124 పరీక్షా కేంద్రాలు
- సంగారెడ్డిలో 35661, సిద్దిపేటలో 22622, మెదక్‌లో 13616 మంది పరీక్షలకు హాజరు
- నేరుగా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం
- పరీక్షా కేంద్రాల నిరంతర పర్యవేక్షణ

ప్రత్యేక బృందాల తనిఖీలు: డీఐఈఓలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 17654 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 15256 మంది, వొకేషనల్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు 1487 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1264 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ జిల్లాలో రెగ్యులర్, వొకేషనల్ కలిపి 35661 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నారు. సిద్దిపేట జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 8030 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 8316 మంది పరీక్షలు రాస్తారు. వొకేషనల్ ఇంటర్ ప్రథమ సంవత్సరం 3136 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 3140 మంది పరీక్షలకు హాజరవుతారు. ఈ జిల్లాలో మొత్తం 22622 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మెదక్ జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 6364 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6086 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వొకేషనల్ ఇంటర్ ప్రథమ సంవత్సరం 635 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 531 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ జిల్లాలో రెగ్యులర్, వొకేషనల్ కలిపి 13616 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మూడు జిల్లాల్లో కలిపి 71899 మంది ఇంటర్‌మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు.



సీసీ కెమెరాల నిఘాలో 124 పరీక్షా కేంద్రాలు

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇంటర్‌మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం 124 కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 52 కేంద్రాలు, సిద్దిపేట జిల్లాలో 41 కేంద్రాలు, మెదక్ జిల్లాలో 31 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్ని ఇప్పటికే గుర్తించిన అధికారులు అవసరమైన ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో కూడా సీసీ కెమెరాల్ని పెట్టారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియంతా కూడా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరగనుంది. పరీక్షా కేంద్రాల్లో మంచినీటి వసతి, టాయిలెట్స్ సదుపాయం కల్పించారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలెటర్లు, ఇతర సిబ్బందిని నియమించి ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు.

నిరంతర నిఘా పర్యవేక్షణ

ఇంటర్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన నిఘాను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష సెంటర్ సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయి. అదే విధంగా ప్రతి ఒక్క సెంటర్ ఒక డిపార్ట్‌మెంటల్ అధికారి, ఛీఫ్ సూపర్‌వైజర్ ఉంటారు. సంగారెడ్డి జిల్లాలో 52 మంది డీఎస్‌లు, 52 మంది సీఎస్‌లు, సిద్దిపేటలో 41 మంది డీఎస్‌లు, 41 మంది సీఎస్‌లు, మెదక్ జిల్లాలో 31 మంది డీఎస్‌లు, 31 మంది సీఎస్‌లు నిరంతరం పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారు. ప్రతి జిల్లాలో ఒక జిల్లా పరీక్షల కమిటీ ఉంటుంది. ఇందులో డీఐఈఓ, డిప్యూటీ తహసీల్దార్, ఎస్ఐ సభ్యులుగా ఉండి పర్యవేక్షిస్తారు. మరో నలుగురు సిట్టింగ్ స్క్వాడ్స్ పర్యవేక్షిస్తారు.

> ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్ బోర్డ్ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 3 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు పోలీస్ బందోబస్త్, పరీక్షా కేంద్రాల గుర్తింపు, హాల్‌టికెట్స్, సీసీ కెమె రాల ఏర్పాటు, మంచినీటి వసతి ఇతర సదుపాయాలన్నీ సన్నద్ధం చేశారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట ఇంటర్‌మీడి యట్ విద్యా అధికారులతో పాటు జిల్లా కలెక్టర్లు పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు నేరుగా హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రతి పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించనున్నారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

ఇంటర్ పరీక్షల సమయపాలనపై బోర్డు సీరియస్ నిబంధనలు పెట్టింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగనుంది. పరీక్షకు హాజరయ్యే సమయపాలనలో ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతివ్వకూడదని బోర్డు నిర్ణయించింది. ప్రతి విద్యార్థి విధిగా కేటాయించిన పరీక్షా కేంద్రానికి ఉదయం 8 గంటల నుంచి 9 గంటల లోపు హాల్‌లోకి రావాలి. 9 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతివ్వబడదని అధికారులు చెబుతున్నారు. విద్యార్థులు చదువుకున్న కళాశాల నుంచి హాల్‌టికెట్ పొందాల్సిన అవసరం లేదని, నేరుగా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావచ్చని సంగారెడ్డి డీఐఈఓ గోవిందరావు తెలిపారు. హాల్‌టికెట్‌పై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం, స్టాంప్ లాంటివి అవసరంలేదన్నారు. విద్యార్థులు విధిగా సమయపాలన పాటించాలన్నారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రతి కేంద్రంలో ప్రత్యేక బృందాల తనిఖీలు, పర్యవేక్షణతో పాటు సీసీ కెమెరాల పరిశీలన ఉంటుందన్నారు.

కార్మిక కర్షక హక్కుల రక్షణ కోసమే చలో పార్లమెంట్

నవతెలంగాణ-కొమురవెల్లి

పోరాడి సాధించుకున్న కార్మిక కర్షక హక్కుల రక్షణ కోసమే ఏప్రిల్ 5న చలో పార్లమెంట్ నిర్వహిస్తున్నామని, గిట్టుబాటు ధరల చట్టంపై భారత రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిన మోడీ ప్రభుత్వం గద్దె దింపడానికి కార్మికులు కర్షకులు ఐక్యంగా ఢిల్లీ కదలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ళబండి శశిధర్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కళావతి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన మండల సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి రాజ్యాంగం కల్పించిన సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా బీజేపీ ప్రభుత్వం చేసిందన్నారు కనీస వేతనాల జీవోలను సవరించకపోవడం వల్ల షెడ్యూల్ ప్రాంతాల్లో నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్ట ప్రకారం వేతనాలు అమలు కావడం లేదని గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులకు రోజుకు రూ 178 గా మోడీ ప్రభుత్వంప్రకటించడం సుప్రీంకోర్టు డైరెక్షన్ ను ఉల్లంఘించడమే అన్నారు అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు రోజు వేతనం రూ 600 లకు పెంచాలని డిమాండ్ చేశారు గ్రామీణ ఉపాధి పనికి 30 శాతం నిధులను కోత విధించడం వెనక భవిష్యత్తులో ఈ పనిని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని చెప్పారు ఇప్పటికే ఐదు కేజీల సబ్సిడీ బియ్యాన్ని ఎత్తివేసిందని మరోవైపు నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించడంలో ఘోరంగా విఫలం అయిందని చెప్పారు వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్యుని జీవితం దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు రైతాంగ రుణమాఫీని చేయడానికి సిద్ధపడని మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు బడ్జెట్లో కోట్ల రూపాయలను రాయితీలను ప్రకటించిందని రైతులకు విత్తనాలు మందులపైన ఇప్పుడే సబ్సిడీని ఎత్తివేసిందని చెప్పారు రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి పంటలకు గిట్టుబాటు ధరల నిర్ణయించే చట్టాన్ని తీసుకొస్తా అని చెప్పిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు ప్రతి పేదవాని ఎకౌంట్లో 15 లక్షలు వేస్తాం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం పట్టణ పేదలకు రెండు కోట్ల ఇండ్ల నిర్మాణం చేసి అందజేస్తాం విదేశాల నుండి నల్లదానాన్ని వెనక్కి తీసుకొస్తాం అని చెప్పిన మోడీ మాటలు నీటి మూటలుగానే మిగిలే అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సనాధి భాస్కర్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం,సీఐటీయూ నాయకులు బి.కృష్ణారెడ్డి, ఎం.కృపాకర్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.శారద, మల్లేశం, నరేష్, మహేష్, చక్రపాణి, బాలస్వామి, శ్రీనివాస్, యాదయ్య, వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన పట్టణ మహిళల నుంచి మహిళా ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్-2023 అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. మహిళా ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్ -2023 దరఖాస్తులకు ఆహ్వానం వచ్చిందన్నారు. ఇందులో వ్యక్తిగత, స్వయం సహాయక సంఘాల మహిళలు,కుటీర పరిశ్రమల మహిళలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అంతేకాకుండా ప్రభుత్వేతర సంస్థ ఎన్జీవోస్,స్టార్టప్స్ చిన్న తర హా, ఇతర రంగాల మహిళలు ప్రభుత్వ అవకాశం కల్పించిందన్నారు. సామాజిక టాయిలెట్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సర్వీస్, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, రవాణా, డీఆర్సీసీ కేంద్ర నిర్వహణ వారికి అవకాశం ఉందన్నారు. చెత్తతో కళాకృతులు తడి చెత్తను వినియోగించుకోవడం వంటి అంశాలల్లో వారు అందించిన సేవలకు అనుగుణంగా అవార్డులకు దరఖాస్తు చేసుకోవలని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. అవార్డులను జూన్ 5న 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం" రోజున అందజేయనున్నట్లు చెప్పారు.

ఘనంగా నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

- గణేష్ గడ్డ దేవాలయంలో నీలం మధు దంపతుల ప్రత్యేక పూజలు
- ఆడపిల్లలు పుట్టిన తల్లులకు రూ.5 వేల చొప్పున ఎన్ఎంఆర్ యువసేన అందజేత
- మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు

నవతెలంగాణ-పటాన్‌చెరు: యువతే బలం బలగం అంటూ సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న చిట్కుల్ సర్పంచు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను మంగళవారం చిట్కుల్‌లో కార్యకర్తలు, అభిమానుల మధ్య కోలాహలంగా నిర్వహించారు. రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో నీలంమధు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మామిడిపల్లి చౌరస్తాలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీశైలం, తిరుపతి నుంచి వచ్చిన వేద పండితులు మధు దంపతులను ఆశీర్వదించారు. చిట్కుల్ మల్లికార్జున స్వామి మైదానంలో ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 50 మంది ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు రక్తదానం చేశారు. పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ బస్తీకి చెందిన ఆడపిల్ల, రామచంద్రపురం ఈఎస్ఐ హాస్పిటల్‌లో పటాన్‌చెరు పట్టణం బాలాజీ నగర్ కాలనీకి చెందిన ఇద్దరు ఆడపిల్లలకు, రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన ఆడపిల్లకు రూ.5 వేల చొప్పున ఎంఎంఆర్ యువసేన సభ్యులు అందజేశారు. సంగారెడ్డి పట్టణం శాంతినగర్ కాలనీలో మహిమ మినిస్టర్ పిల్లల ఆశ్రమంలో అన్నదానం చేశారు. తెల్లాపూర్, లింగం పల్లి,అమీన్‌పూర్, బీరంగూడ, అశోక్ నగర్, రామచంద్రపురం, కిష్టారెడ్డిపేట రహదారి పక్కన ఉన్న పాదాచార్లకు భోజనం పంపిణీ చేశారు. రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీలోని ప్రాథమిక పాఠశాలలో, ఉస్మానగర్, ఇంద్రనగర్, న్యూ ఎంఐజీ, ఓల్డ్ ఎంఐజీ లోని ప్రాథమిక పాఠశాలలో 1065 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. అనంతరం చిట్కుల్లో కార్యకర్తలు అభిమానుల మధ్య ఎంతో ఆర్భాటంగా తన జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఇతర జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య జరుపుకోవడం ఆనందగా ఉందన్నారు. తన జీవితం సామాజిక, ప్రజా సేవకే అంకితమన్నారు.



మున్సిపల్ మంత్రి కేటీఆర్ ను కలిసిన నీలం మధు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదినం పురస్కరించుకుని హైదరాబాద్‌లో మున్సిపల్ ఐటీ శాఖామంత్రి కేటీఆర్‌ను మర్యాపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం అందించారు. మధు చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజల్లో వస్తున్న ఆదరణకు నీలం మధును అభినందించారు.







సాయిధ పోరాటాలకు గుర్తింపు లేకుండా కుట్ర

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

స్వాతంత్రం వచ్చిన అమరులైన అమరుల త్యాగదనుల పేరు, తెలంగాణ సాయుధ పోరాటాలకు గుర్తింపు లేకుండా కుట్రలు జరుగుతున్నాయని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట అమరుల 75వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి ప్రభాకర్ రావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం హుస్నాబాద్ పట్టణం నుండి మహ్మదపూర్ గ్రామంలోని అమరుల స్థూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అమరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన పేద మధ్యతరగతి కుటుంబాల బతుకులు మారలేదన్నారు. కులం మతం పేరుతో పార్టీలు వస్తున్నాయని, సెంటి మెంట్లతో రాజకీయాలు చేసే పరిస్థితి నెలకొందన్నారు.సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మరోసారి పోరాటాలకు సిద్ధం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద పవన్, గడిపే మల్లేష్, సుదర్శన చారి, జేరిపోతుల జనార్ధన్, శ్రీధర్, రాజకుమార్ సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శిశు రక్ష పిల్లల ఆసుపత్రిలో బాలుడి మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే ఘటన?
- ఆసుపత్రి ఎదుట బాలుడి బంధువుల ఆందోళన





నవతెలంగాణ-సంగారెడ్డి

అనారోగ్యంతో శిశురక్ష పిల్లల ఆసుపత్రిలో చేరిన ఏడేండ్ల బాలుడు మృతి చెందాడు. బాలుడి మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆసుపత్రి ఎదుట బాలుడు బంధువులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన బాయికాడి అనిల్ కుమార్ కుమారుడు ఆశీల్ కుమార్(7) అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ నెల 9న శిశు రక్ష ఆసుపత్రిలో చేర్పించారు. బాలుడి లంగ్స్‌లో నీరు ఉన్నదని.. నీరు తీసేయాలని, నిమోనియా లక్షణాలు కూడా ఉన్నాయని వైద్యులు తెలిపారు. చికిత్స చేస్తే రెండు మూడు రోజుల్లో వెళ్లిపోవచ్చునని చెప్పి.. ఐదు రోజులు పాటు ఆసు పత్రిలోనే చికిత్స చేశారు. మంగళవారం బాలుడి పరిస్థితి బాగాలే దని నిలోఫర్ లేదా రెయిన్బో ఆస్పత్రికి తీసుకువెళ్లాలని డాక్టర్ రిఫర్ చేశాడు. వెంటనే బాలుడిని అంబులెన్స్‌లో మధ్యాహ్నం 1:58 గంటలకు రెయిన్బో ఆస్పత్రికి తరలించారు. బాలుడు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శిశురక్ష డాక్టర్ల నిర్లక్ష్యంతోనే బాలుడు మతి చెందాడని బంధువులు ఆరోపించారు. అన్ని రిపోర్టులు బాగానే ఉన్నాయని.. రెండు రోజుల్లో పంపిస్తామని చెప్పిన డాక్టర్ మంగళవారం విషమంగా ఉందని చెప్పి హడావుడి చేసి అంబులెన్స్‌లో ఎక్కించారని ఆరోపించారు. అంబులెన్స్‌లో బాబు వాంతులు చేసుకున్నాడని.. డాక్టర్‌ను పిలిచినా రాలేదన్నారు. హాస్పటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే బాబు మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ రాజ్ కుమార్ లైసెన్సు రద్దు చేయాలని, శిశిరక్ష ఆసుపత్రి అనుమతులు రద్దుచేసి శాశ్వతంగా మూసివేయాలని బాలుడి బంధువులు, తాళ్లపల్లి సర్పంచ్ డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఎదుట బంధువులు పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బంధువులు రోడ్డు పైకి వచ్చి ఆందోళనలు చేయగా పోలీసులు వారిని పక్కకి పంపించారు సర్పంచ్ ప్రవీణ్, బంధువులు యాజమాన్యంతో చర్చించగా రూ.మూడు లక్షల పరిహారం ఇవ్వడానికి అంగీకరించారు.




మానవాళికి కారల్‌మార్క్స్ దిక్సూచి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

ప్రపంచ మానవళికి కారల్ మార్క్స్ దిక్సూచి అని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. కారల్ మార్క్స్ 131వర్ధంతి సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం శశిధర్ మాట్లాడుతూ 1818 మే 5న జన్మించిన ఆయన 1883 మార్చి 14 మరణించారని గుర్తు చేశారు. కార్మిక వర్గం శ్రమ దోపిడీకి గురవుతున్న విషయాన్ని స్పష్టంగా వివరించారని తెలిపారు మానవాళి దోపిడీ నుండి విముక్తి చెందాలంటే ఏకైక మార్గం సోషలిస్టు వ్యవస్థ అని మార్గం చూసిన వ్యక్తి కారల్‌మార్క్స్ అని అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక, గతి తారికగా భౌతిక వాదం,చారిత్రక భౌతిక వాదం, పెట్టుబడి గ్రంథం, లాంటివి అనేక విలువైన శాస్త్రలను శాస్త్రీయ కోణంలో రచించి కార్మిక వర్గానికి అండగా నిలిచిన మహానుభావుడని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జిల్లా నాయకులు జాలిగాపు శిరీష,సంతోష్,నవీన్, రఘునందన్, జనార్ధన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
బుధవారం 15 మార్చి 2023



ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన రాష్ట్ర వైద్య బృందం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్ (బి)30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో అవార్డు కోసం మంగళవారం రాష్ట్ర కాయకల్ప క్వాలిటీ వైద్య బృందం సందర్శించారు. స్వచ్ఛభారత్ అభియాన్ కింద ఆస్పత్రిలో పరిసరాలు పరిశుభ్రత, ప్రజలకు వైద్యం ఎలా చేస్తున్నారో క్వాలిటీ బృందం డాక్టర్లు నారాయణరెడ్డి, రమ్య, శైలజ, షేర్ ఇండియా పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులతో కలిసి పలు వార్డులను తిరిగి చూశారు. గర్భిణీ స్త్రీలకు డెలివరీ కేంద్రంలో వైద్యం ఎలా అందుతుంది.. ఎంతమంది రోగులు వస్తున్నారు, సౌకర్యాల ఎలా ఉన్నాయో ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాష్మీ, ఆసుపత్రి డాక్టర్లు చంద్రశేఖర్, రూపెన్ చక్రవర్తి, ఆస్పత్రిలో నర్సులు, వైద్య సిబ్బంది ఉన్నారు.



ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని మల్లికార్జున్‌నగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం 8వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సత్యనారాయణ, కాలనీ అధ్యక్షులు రఘురాం రెడ్డి, జనరల్ సెక్రెటరీ విట్టల్, వెంకటస్వామి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, కృష్ణమూర్తి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



సిర్గాపూర్ జెడ్పీటీసీకి జెడ్పిసీఈఓ పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ జెడ్పీటీసీ రాఘవరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై మోకాలు చిప్ప ఆపరేషన్ చేసుకొని తిర్గాపూర్ మండలంలోని తన స్వగ్రామం కడ్పల్‌కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న సంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో ఎల్లయ్య సిర్గా పూర్ ఎంపీడీవో సుజాత, సిబ్బందితో కలిసి జెడ్పిటిసి ఇంటికి వెళ్లి పరావ ర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిబ్బంది, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం చైర్మన్ చింత ప్రభాకర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భరత్ సత్యనారాయణ మాటా ్లడుతూ.. ఉద్యోగులకు త్వరలో నూతన పీఆర్సి ఇప్పించాలని చింతా ప్రభాకర్‌కు కోరగా.. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని చింతా ప్రభాకర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ప్రభు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, పి. ఉమాకాంత్ జిల్లా కార్యదర్శి, ప్రభాకర్ చారి, వై.ప్రభు పాల్గొన్నారు.

ఆరుట్లలో సీసీ కెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-కంది



మండలంలోని ఆరుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం 16 సీసీ కెమెరాలను డీఎస్పీ రవీంద్ర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిసి కెమెరాలు ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉంటుందన్నారు. దొంగలకు దొంగతనాలు చేయలనే ఆలోచన కూడా రాదన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి రూరల్ సీఐ శివలింగం, రూరల్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్క్ సుందరీకరణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని బాలవిహార్ పార్క్ సుందరీకరణ పనులు ప్రారంభమైనట్టు కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. మంగళవారం పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలవిహార్ పార్క్‌లో 15 రోజుల క్రితం లైటింగ్ పనులు ప్రారం భించామని.. త్వరలోనే పార్క్ అంతా విద్యుత్ దీపాలతో కలకళలాడేటట్లు పనులు పూర్తి చేస్తామన్నారు. సాయి నగర్ కాలనీలో ఉన్న థీమ్ పార్క్ కన్నా ఆధూణీకరించి.. ఎక్కడా లేనివిధంగా నూతన టెక్నాలజీతో మోడల్ పార్క్‌గా తీర్చుదిద్దు తామన్నారు. ఎల్లార్తి మల్లేష్,రాజు, రమేష్,నవీన్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలనా దినోత్సవం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మేళసంఘం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలనా దినోత్సవం జరిపారు. అందులో భాగంగా శివకుమార్ వరుణ్, శ్రీనాథ్, జోత్స్న, విశాలాక్షి, సుప్రజ, హారిక వినయ్ కుమార్‌లు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిద్దేశ్వర్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య డిగ్రీ కళాశాలలో రేపు క్యాంపస్ సెలక్షన్

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్‌లోని ఆచార్య డిగ్రీ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో రేపు(గురువారం) క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ తెలిపారు. ఉదయం 9 గంటలకు క్యాంపస్ సెలక్షన్ జరుగుతాయన్నారు. క్యాంపస్ సెలక్షన్‌లో పాల్గొనే అభ్యర్థులు 2022 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలన్నారు. 60 శాతం మార్కులు కలిగి బీఎస్సీలో కెమిస్ట్రీ ఒక సబ్జెక్ట్ కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు ఆచార్య డిగ్రీ కళాశాల జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా ఆఫీసులో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అన్ని జిల్లాల అభ్యర్థులు మరియు స్థానిక అభ్యర్థులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించుకోవచ్చని మిర్జా పూర్ (బి) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమారి అన్నారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు స్వయం పరిపాలనా దినో త్సవం ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా వినయ్, ఎంఈఓ గ్రాండ్ విన్, హెచ్ఎం అఖిలా వ్యవహరించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, ఉపాధ్యాయులు హరిణీత ఉన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు మహిముద్దీన్ మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్ది సమాజానికి ప్రయోజకులుగా చేసేది ఉపాధ్యాయులే అని.. ఉపాధ్యాయ వృత్తి చాలా విలువైందన్నారు. ఈ కార్యక్రమంలో అనురాధ, మురళీకృష్ణ పాల్గొన్నారు.



ఝరాసంగం : మండలంలోని క్రిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ అమర్‌జీత్ హాజరై మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, వారి ఉజ్వల భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుం టుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జిన్నారం మండల సభ

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల సర్వసభ్య సమావేశం నేటి ఉదయం 11.00 గంటలకు జిన్నారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ అధ్యక్షుతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గీతమ్‌లో తృణధాన్యాల గోడపత్రికల ప్రదర్శన

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం 'తృణధాన్యాల ప్రాసెసింగ్: పరికరాలు, యంత్రాలు, ప్యాకేజింగ్' అనే అంశాలపై గోడపత్రికల రూపకల్పన పోటీని నిర్వహించారు.అంతర్జాతీయ తృణధాన్యాల ఏడాది-2023లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలకు సంగారెడ్డి జిల్లా, కందిలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ కుమార్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి, విజేతలను ఎంపిక చేశారు. పండించిన తృణ ధాన్యాలను తినదగిన లేదా విక్రయించదగిన ఉత్పత్తులుగా మార్చడానికి మూడు దశల ప్రక్రియను చేపట్టాల్సి ఉంటుందని పోటీలో పాల్గొన్న విద్యార్థులు వివరించారు. నానబెట్టడం, మొలకెత్తించడం తొలి ప్రక్రియ అని, ఉడకబెట్టడం లేదా ఉబ్బడం రెండో దశ అని, వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా చేయడం మూడో ప్రక్రియగా వారు అభివర్ణించారు.ఈ ప్రక్రియలో డి-హల్లర్లు, మిల్లర్లు, ఫ్లేకింగ్, సఫింగ్ యంత్రాలను వినియోగిస్తారని విద్యార్థులు పేర్కొన్నారు. డి-హల్లర్లు తృణధాన్యాల పై పొరను తొలగించడానికి పనికొస్తాయని, వ్యర్థాలను తగ్గించడం ద్వారా ఈ ప్రక్రియ మరింత సమర్థంగా చేయడానికి తోడ్పడుతుందన్నారు. మిల్లింగ్ ప్రక్రియ ద్వారా ధాన్యాన్ని పిండిగా రుబ్బి, మంచి ఆకృతి, రుచిగా ఉండేలా ఆహార ఉత్పత్తిని తయారు చేయడమన్నారు. ఉబ్బిన తృణధాన్యాలను వేడి, ఒత్తిడి చేయడానికి పఫింగ్ ప్రక్రియ ఉపకరిస్తుందని విద్యార్థులు తెలియజేశారు. ఆయా యంత్ర పరికరాలు, అవి పనిచేసే విధానాలను వారు గోడపత్రికలలోప్రదర్శించారు. తృణధాన్యాల వినియోగం వల్ల ఒనగూరే ప్రయోజనాలను వివరించారు.





హవానా - 2.0...

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల రేపు, ఎల్లుండి రెండ్రోజులపాటు 'హవానా-2.0' పేరిట ఇంజనీరింగ్ విద్యార్థులకు పలు పోటీలను నిర్వహిస్తున్నట్టు విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి తెలియజేశారు. ప్రాజెక్టు ఎక్స్ పో (రూ.30 వేల విలువ గల ఆకర్షణీయమైన బహుమతులు), రోబో రేస్, ఎలక్ట్రానిక్ స్కెచ్, పేపర్-పోస్టర్ ప్రజెంటేషన్, లెన్స్ ఫాలోవర్, డ్రోన్ రేస్, టెక్నో క్విజ్, ట్రెజర్ హంట్, వక్తృత్వం వంటి పలు పోటీలను ఆ రెండు రోజులలో నిర్వహిస్తామన్నారు. ఇందులో విజేతలకు ఆకర్షణీయమైన నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా ఈ పోటీలలో పాల్గొనవచ్చని, వివరాల కోసం విద్యార్థి సమన్వయకర్త సాయికుమార్ 93484 55589ని సంప్రదించాలని డాక్టర్ మాధవి సూచించారు.



డబుల్ బెడ్ ఇండ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట్ మున్సిపల్‌లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అదనపు కలెక్టర్ వీరారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. కాగా ఈ ఇండ్లు లబ్దిదారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని అధికా రులు సూచించారు. పట్టణంలోని ఆయా అభివృద్ధి పనులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, పి ఆర్ డిఈ కురుమయ్య, తహసిల్దార్ వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ ఎంపీపీ రామాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మాజీ కౌన్సిలర్ పులుగు గోపి తదితరులు పాల్గొన్నారు.

బల్దియా చెరువుల సుందరీకరణకు చర్యలు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- కోటి 50 లక్షల అంచనా వ్యయంతో బండ్లగూడ దోషం చెరువు వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-పటాన్‌చెరు

జిహెచ్ఎంసీ పరిధిలోని ప్రధాన చెరువుల సుందరీకరణకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ బండ్లగూడ పరిధిలోని దోషం చెరువు పరిధిలో కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు మంగళవారం స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, సాకి చెరువు, దోషం చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం చెరువుల సుందరీకరణకు ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దోషం చెరువు కట్టపై ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించేలా పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అఫ్జల్, బండ్లగూడ అధ్యక్షులు గోపాల్, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఖర్చులు భారం కావొద్దనే సీఎం సహాయనిధి

నవతెలంగాణ-కల్హేర్

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన పేదలకు ఆసుపత్రి ఖర్చులు భారం కావొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం సహాయ నిధి పథకం కింద చెక్కులను మంజూరు చేసి అందిస్తున్నదని నారాయణఖేడ్ శాసనస భ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్లోని క్యాంపు కార్యాలయంలో కల్హేర్ మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ యువత అధ్యక్షుడు బైరు పండరీ తల్లి చంద్రకళకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కల్హేర్ జడ్పీటీసీ నర్సింహ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, ఎంబిఆర్ ఫౌండేషన్ సంస్థ చైర్మెన్ రోషన్ రెడ్డి, సర్పంచ్ తనయుడు జ్ఞానేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పెండ రాములు తదితరులు పాల్గొన్నారు.



మొగి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

వరి పంటలో వచ్చే మొగి పురుగు, జింకులోప నివారణకు పాటించాల్సిన పద్ధతుల గురించి జిల్లా వ్యవసాయ అధికారి బి.నర్సింహారావు మండల పరిధిలోని కానుకుంట రైతు వేదికలో మంగళవారం రైతులకు అవగాహన కల్పిం చారు. మొగిపురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ గుళికలు ఎకరాకు 8 కిలోలు వాడాలని, అదేవిధంగా జింక్ లోప నివారణకు జింక్ సల్ఫేట్ లీటర్ నీటికి 2 గ్రాములు కలిపి స్ప్రే చేయాలన్నారు. వారంలో ప్రతీ మంగళవారం, శుక్రవారం రైతువేదికలో జరిగే రైతు మీటింగ్‌లకు అందరూ తప్పకుండా హాజరై.. సాగులో వచ్చే సందేహాలను వ్యవ సాయ అధికారులతో చర్చించి తగిన సలహాలు పొందాల న్నారు. వరి చిరుపొట్ట దశలో పోటాష్, యూరియాతో కలిపి తప్పని సరిగా వాడాలన్నారు. ఏడిఏ పటాన్చెరు సురేష్, మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు, ఏఈఓ అస్మిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఖాజిపల్లి రేణుక ఎల్లమ్మకు ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ-జిన్నారం

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే గ్రామ దేవతల జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్యా విధానానికి కృషి చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి

నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని.. అలాగే ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ విద్యా విధానానికి కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన పదో తరగతి టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సెంట్ ఆన్స్ స్కూల్లో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రవి హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ అనునిత్యం అనేక పోరాటాలు చేయడమే కాకుండా.. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇలాంటి పరీక్షలను సైతం నిర్వహిస్తున్నదన్నారు. సెయింట్ ఆన్స్ స్కూల్ సందిద్య, ఆంథోనీ విద్యార్థులు, సహస్ర, మాళవిక, జోగిపేట్ సాయి, కృష్ణవేణి స్కూల్ అభిజ్ఞ, శ్రీ రిషి స్కూల్ అరుణ్ కుమార్, శ్రీ హర్ష సాయి, గ్రేష్ స్కూల్ అభిషేక్, కాకతీయ హై స్కూల్ ఐశ్వ, తబసుం సాహితీ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయిలో టాప్ టెన్‌లో నిలువగా.. వారికి బహుమతులు అందజేశామన్నారు. అనంతరం స్కూల్ చైర్మెన్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపయో గకంగా టాలెంట్ టెస్టులు పెట్టి.. వారిని ప్రోత్సహించడం చాలా అభినందనీయం అన్నారు. విద్యార్థుల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, విద్యార్థులు తల్లిదండ్రులు టీచర్స్ పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ ఏ.సుజాత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా కమిషనర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌లు, మహిళ సంఘాల సభ్యులు, వివిధ సమాఖ్యల ఆర్.పిలు ఓబీలు, శానిటేషన్ మహిళలు, కార్యాలయ సిబ్బందితో ర్యాలీ చేపట్టారు. అనంతరం అమీన్‌పూర్ పురపాలక సంఘంలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి అధ్యక్షతన ముగింపు సమావేశం ఏర్పాటు చేశారు. మార్చి 8 నుంచి 14 వరకు మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ఆటల పోటీలు, చిరు ధాన్యాలతో చేసిన వంటలు, రంగోలి, మెహెంది మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం చైర్మెన్ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు పోటీ పట్టుదలతో అన్ని రంగాల్లో రాణించి విజయం సాధించాలని, మహిళా శక్తులుగా ఎదగాలన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎ.సుజాత మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు స్వేచ్ఛ, సమానత్వంతో విజయం సాధించాలని మహిళా సాధికారికతకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. గత వారం రోజులుగా మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొనీ విజేతలైన మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ మహిళా కౌన్సిలర్లు రాజేశ్వరి, కల్పన నవనీత, మంజుల, బాలమణి, కృష్ణ బిజిలి రాజు, ఆర్‌ఓ వెంకట రామయ్య , మెప్మా టీఎంసీ శ్రీనివాస్, ఆర్‌పిలు, ఓబిలు, మున్సిపల్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఛలో హైదరాబాద్‌కు తరలిన కేవీపీఎస్ నాయకులు



నవతెలంగాణ-సదాశివపేట

డీఎస్ఎంఎం అఖిలభారత కమిటీ పిలుపుమేరకు కేవీపీఎస్(కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం) ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద మంగళవారం తలపెట్టిన మహాధర్నాకు సదాశివపేట నుంచి కేవీపీఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా దళితులపై రోజు రోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దేశవ్యాప్తంగా దళితబంధు అమలు చేయాలని, రాష్ట్రంలో దళిత బంధు ఒకే దఫాలో దళితు లందరికీ వర్తింపజేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ కు చైర్మన్ సభ్యులను తక్షణమే నియమించాలని లాంటి తదితర డిమాండ్‌లతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామని.. ఇప్పటికైనా దళితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులుటి మల్లేశం, ఎం మహేష్, నాయకులు మహేం దర్, శ్రీనివాస్, విజయ్, ఉశయ్య ఏసోబు, సురేష్,రాజేష్, సుధకర్, ప్రకాష్, యాద య్య, రమేష్, డి డేవిడ్, లక్ష్మణ్, టీ నరసింహారాజ్, డి వెంక ట్, దిలీప్ శ్రీకాంత్ నవీన్ శ్రీకాంత్ అనిల్, ఆనంద్, అష్వక్స్, ప్రశాంత్, మహేష్, సంతోష్, అనుక్, దుర్గాప్రసాద్, ధన్ను, నగేష్, లక్ష్మణ్, భాస్కర్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

వచ్చే నెల 5న నిర్వహించన తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో పార్లే ఆగ్రో పరిశ్రమ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మోడీ కార్మిక, ప్రజా, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కావట్లేదన్నారు. తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలని.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, మతోన్మాద విధానాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. మోడీ విధానాలను ప్రజలు చైతన్యవంతంగా తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతు సమస్యలు పరిష్కారం చేయాలని, ధరలను తగ్గించాలంటూ తదితర సమస్యలపై వచ్చేనెల 5న లక్ష మందితో తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికవర్గం ముందుండి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, రాజశేఖర్, కిరణ్, శ్రీకాంత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు

నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అమీన్‌పూర్ మండల పంచాయతీ అధికారి రాజ్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం కృష్ణారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక పంచాయతీ పరిధిలోని పలువురు బిల్డర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓ అక్రమ నిర్మాణాన్ని పంచాయతీ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. కృష్ణారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధిలో జి ఫ్లస్ టు పరిమితికి మించి నిర్మిస్తున్న నిర్మాణాలను గుర్తించి వారికి నోటీసులు అందజేస్తున్నామన్నారు. అయినా కూడా బిల్డర్లు తమ ఇష్టారాజంగా నిర్మాణాలు చేపట్టాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కూల్చివేతల్లో కృష్ణారెడ్డిపేట పంచాయతీ సెక్రెటరీ బలరాం, పటేల్ గూడా పంచాయతీ సెక్రెటరీ ఉమామహేశ్వరరావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-జిన్నారం

జీవితంపై విరక్తి చెందిన ఓ ఒంటరి మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటన జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకంచి గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మృతురాలి తండ్రి నాగేశ్వర రావు, జిన్నారం ఎస్సై విజయ రావు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్చెరువు మండలం రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన చాకలి నాగేశ్వరరావుకు ఇద్దరు ఆడపిల్లలు. రెండో కూతురు చాకలి కళ్యాణి (36) గతంలో రెండు పెండ్లిళ్లు చేసుకుంది. మొదటి భర్త ఆమెను విడిచిపెట్టి వెళ్లిపోగా, రెండో భర్తకు విడాకులు ఇచ్చింది. కాగా ఆమెకు ఇద్దరు సంతానం. అయితే కళ్యాణి ఒంటరిగా జీవిస్తూ చెడు సిగరెట్లు, మద్యం లాంటి చెడు అలవాట్లకు బానిసయింది. ఇలా మద్యం సేవించినప్పుడు గతంలో సీసాతో కోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఈనెల 7న ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. కాగా మంగళవారం కొడకంచి గ్రామ సమీపంలోని అమ్మ చెరువు కట్ట వద్ద మద్యం సేవించి, సిగరెట్లు తాగిన తర్వాత జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.





మేధపల్లిలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని మేధపల్లిలో సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కంటికి సంభందించిన ఎలాంటి లోపాలు ఉన్న గ్రామ ప్రజలందరూ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో వైద్యసహాయం పొంది అవసరమైనా పరికరాలను పొందలన్నారు. పంచాయతీ కార్యదర్శి కాంచన,ఉప సర్పంచ్ శంకరమ్మ,వార్డ్ సభ్యులు శివన్న, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగమేష్ పటేల్, గ్రామ పెద్దలు మనయ్య పాటిల్,ముక్తార్ పటేల్,పాషా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యత లభిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీలో నిర్వహించిన జీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజర య్యారు. అనంతరం విజేత లుగా నిలిచిన బీరంగూడ జట్టుకి 50వేల రూపాయలు, ఎంఆర్ఎఫ్‌గా నిలిచిన పటాన్ చెరు జట్టుకి 25 వేల రూపాయల సొంత నిధులను నగదు బహుమ తులుగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ద్వారా బలవర్ధకమైన ఆహారం

నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్ (మనోహరాబాద్)

చిన్న పిల్లలు పూర్తి ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అంగన్‌వాడీల ద్వారా మంచి పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని తూప్రాన్ మున్సిపల్ చైర్మెన్ బొంది రాఘ వేందర్‌గౌడ్ అన్నారు. బాల్యవివాహాలపై మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు అవగాహ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే వారు చురుకుగా తయారవుతారన్నారు. అంగన్ వాడిలలో చిన్న పిల్లలకు, మరియు మహిళలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని.. ఆడపిల్లలకు యుక్త వయస్సు వచ్చినప్పడే వివాహం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తార్, అంగన్‌వాడీ టీచర్ సుకణ్య, మహిళలు పాల్గొన్నారు.



మహిళల అభ్యున్నతి సీఎం కేసీఆర్ కృషి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మహిళల అభ్యున్నతి సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని.. మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పోతారం సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పావలా వడ్డీని తిరగి వారి ఖాతాలోకి జమచేయడంతో మనోహరాబాద్ గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ చెక్కులను సర్పంచ్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపి ఏపీఎం పెంటాగౌడ్, గ్రామ కమిటీ పార్టీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరేష్, కార్యదర్శి రజితలతో పాటు మహజిళా సంఘాల గ్రూపుల మహజిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్గి తెగులు నివారణకు చర్యలు

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట్, నందిగామ గ్రామాల్లో పలు రైతుల పంట పొలాలను మండల వ్యవసాయ అధి కారి సతీష్ మంగళవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు ఉధృతి అధికంగా ఉన్నదని.. దీని నివారణకు ఎకరాకి ట్రైసైక్లోజోల్ 120గ్రా లేదా ఐసోప్రోథయోలిన్ 350ఎం ఎల్ పిచికారి చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం వరిపంట చిరు పొట్ట దశ లో ఉంది కాబట్టి.. మొగిపురుగు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఎకరాకి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 ఎం ఎల్ పిచికారి చేయాలన్నా. ఈ కార్యక్రమంలో ఏఇఓ కావేరి, తదితర రైతులు పాల్గొన్నారు.

రిపోర్టర్‌కు జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని నాగ్‌దార్ గ్రామానికి చెందిన ఈనాడు రిపోర్టర్ తల్లి రెండ్రోజుల క్రితం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కల్హేర్ జడ్పీటీసి జి నర్సింహారెడ్డి మంగళవారం రిపోర్టర్ వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ తనయుడు గోపి, మొదలుకుంట సర్పంచ్ తనయుడు గోవింద్, బీఆర్ఎస్ నాయకులు ధన్సింగ్, పండరి, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

శ్రీ విద్య పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-పాపన్నపేట



మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. అనంతరం వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కలెక్టర్‌గా చంద్రిక, డీఈవోగా హర్షవర్ధన్, ఎంఈఓగా శ్రీజ, ప్రధానోపాధ్యాయులుగా ప్రతిక్ గౌడ్, ఉపాధ్యాయులుగా నాగచైతన్య, శివకుమార్, శ్రీనితి, ద్వితీహాస, మన్విత, హర్షిత్, చరణ్య, రవళిక, స్నేహిత, అవంతిక, అక్షర, ప్రణవితోపాటు పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రధానోపాధ్యాయులు రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిత లాక్ష్మప్ప, సుమన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్, న్యాల్‌కల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ వార్షిక పరీక్షల కేంద్రాలను ఎస్సై వినయ్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఇంటర్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తగిన సౌకర్యాలు ఉన్నాయో లేదా.. సీసీ కెమెరా ఉందా లేదా పరిశీలించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకోవాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు గట్టి భద్రత ఏర్పాటు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. ఆయన వారి వెంట ప్రిన్సిపాల్‌లు అశోక్ , శ్రీనివాస్ ఉన్నారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-కంగ్టి



కంగ్టి మండల నూతన తహసీల్దార్‌గా ఇటీవలే ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. నాయకులు కుర్తె శ్రీనివాస్‌రెడ్డి, మహిపతి, భూమారెడ్డి, రాంగొండ తదితరులు ఉన్నారు.



బీజేపీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మహేశ్వరంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా.. అక్కడికి వెళ్తున్న మండల బీజేపీ, బీజేవైయం నాయ కులను మంగళవారం హద్నూర్ పోలీసులు మార్గమధ్యంలో అరెస్టు చేసి స్టేషన్‌కి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ న్యాల్‌కల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, గంగ్వార్ బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ చారి, ఓంకార్ యాదవ్ వీరన్న, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, అశోక్ తదితరులున్నారు.

బకాయి కిందకే రైతుబంధు డబ్బులు

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి
- అధికారులతో సమీక్షించి పరిష్కరిస్తాం కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్‌రూరల్

రైతుబంధు, పింఛన్ డబ్బులను బ్యాంకులు బకాయి కిందకే జమచేసుకుంటున్నాయని.. దీంతో రైతులు, పింఛన్ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. అలా జమ చేసుకోకుండా బ్యాంకులకు తగు ఆదేశాలు జారీచేయాలని సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుకు ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమిస్తే వారు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని ఆరోపించారు. ఇప్పటికీ కొంతమంది రైతులకు రైతు బందు డబ్బులు పడలేదని, ఆ వివరాలను క్లస్టర్ వారీగా వెంటనే అందించాలన్నారు. రైతుబీమాకు సంబంధించి పెండింగులో ఉన్న 121 కేసులకు సంబంధించి కుటుంబ సభ్యులకు డబ్బులు అందేలా చూడాలన్నారు. దీంతో కలెక్టర్ రాజర్షి షా స్పందించి.. సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామ హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని మాత, శిశు సంరక్షణ కేంద్రంలో రోగుల వెంట వచ్చిన వారికి నిలువ నీడ లేదని, కాన్పులు అయిన తర్వాత ఇన్ఫెక్షన్ సమస్యలు వస్తున్నాయని పలువురు సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో బిల్లులు ఎక్కువగా వసూలు చేస్తున్నారన్నారు. రక్తహీనత, ఇమ్యూనిటీ కారణంగా ఇన్ఫెక్షన్స్ వస్తున్నాయని ప్రాథమికంగా గుర్తించామని.. ఇన్ఫెక్షన్ కమిటీ ద్వారా వారం వారం మానిటరింగ్ చేస్తున్నామన్నారు. నిమ్స్ ధరల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వివిధ శస్త్ర చికిత్సలు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు కింద జిల్లాలో ఇప్పటి వరకు 2,12,622 మందికి కంటి పరీక్షలు చేసి 22,876 మందికి రీడింగ్ అద్దాలు, 11606 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు అందజేశామన్నారు. ప్రభుత్వాసుపత్రులలో 83 శాతం మేర ప్రసవాలు చేసి రాష్ట్రంలో అగ్రగామిలో ఉన్నామని, 90 శాతం లక్ష్య సాధన దిశగా కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో కోతులు, కుక్కల బెడద అధికంగా ఉందని కొందరు సభ్యులు ప్రశ్నించగా.. అటవీ శాఖ, పోలిసు చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టి వాటి రవాణాకు అడ్డుకట్టకే వేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 641 సీసీరోడ్ల నిర్మాణం చేపట్టి 77 పనులు పూర్తిచేశామని, 129 పనులు పురోగతిలో ఉన్నాయని, ప్రజాప్రతినిధులకు రోడ్ల నిర్మాణం పై సమాచారమిస్తూ వారి సహకారం, భాగస్వామ్యంతో నాణ్యతగా పనులు చేపట్టాలని, ఎటువంటి ఫిర్యాదులకు తావివ్వవరాదని కలెక్టర్ హెచ్చరించారు. రోడ్ల నిర్మాణానికి వేసవి కాలం మంచి సమయమని, టెండర్ల ద్వారా తండాలలో సి.సి.రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రజల నుండి ఫిర్యాదులు రాకముందే విద్యుత్ సరఫరాకు అవసరమైన ఫీడర్లు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. నిజాంపేటలో పంటల సాగుకు రైతులు పూర్తిగా బోర్లపై ఆధారపడ్డారని, బోర్ కనెక్షన్ కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. పల్లె ప్రగతిలో భాగంగా గుర్తించిన లూజ్ వైర్లు, ఇండ్ల మీదుగా వెళ్లిన విద్యుత్ తీగలు, ఒంగిన స్తంబాలు, ట్రాన్సఫర్మర్లకు కంచెలు ఏర్పాటు వంటి వాటిపై దృష్టికి సారించి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా వివిధ కారణాల వల్ల విద్యుత్ షాక్ తో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సూచించాగా ఎలక్ట్రికల్ ఆక్సిడెంటల్ ట్రాకింగ్ సిస్టం ద్వారా తగు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వేసవి దృష్ట్యా మంచినీటి ఎద్దడి తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, మనోహరాబాద్, పిల్లికొట్టాల్‌లలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మిషన్ భగీరథ నీటిని అందించాలని ఎమ్మెల్సీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

మన ఊరు మన బడి క్రింద ఎంపిక చేసిన పాఠశాలలోనే గాక ఆడపిల్లలు ఎక్కువగా చదువుచున్న టాయిలెట్స్ లేని పాఠశాలను గుర్తించి శౌచాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కాగా మన ఊరి మన బడి క్రింద కోటి రూపాయల లోపు వ్యయం కాగల పనులకు టెండర్లు రానిచో ఎస్ఎంసీ కమిటీ తీర్మానం ద్వారా నామినేషన్ పద్ధతిలో పనులు చేయడానికి చొరవ చూపాలని, నిధుల కొరత లేదని కలెక్టర్ సభ్యులకు తెలిపారు. వివిధ కారణాలతో ఆగిపోయిన, తిరస్కరణకు గురైన పింఛన్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద 1,76,109 జాబ్ కార్డుదారులకు పనులు కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై తగు చర్యలు తీసుకొని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్ర గౌడ్, జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, జిల్లా పరిషద్ సీఈఓ వెంకట శైలేష్, జిల్లా అధికారులు ఆశాకుమారి, చందునాయక్, చంద్రశేఖర్, రవి ప్రసాద్, యుగంధర్, జానకి రామ్, కమలాకర్, రాధాకిషన్, శ్రీనివాస్ తదితర జిల్లా అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపిపి లు, కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కెనాల్ సర్వే పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మెదక్‌రూరల్



కెనాల్ పనులకు సంబంధించి భూసేకరణ, సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేసి అవార్డు పాస్ చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్ హాల్‌లో కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల పురోగతి, భూ సేకరణ, కెనాల్ పనులకు సంబంధించి అదనపు కలెక్టర్ రమేష్ తో కలిసి నీటిపారుదల, రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఏజెన్సీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రామాయంపేట కాలువకు సంబంధించి భూ సేకరణ,పెగ్ మార్కింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రామాయంపేట కెనాల్‌కు సంబంధించి డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అదనంగా అవసరమైన భూ సేకరణ చేసి అవార్డు పాస్ చేసి పెగ్ మార్కింగ్ చేయాలని ఆదేశించారు. భూ సేకరణకు సంబంధించి అవార్డు పాసైన వాటికి నిధుల మంజూరు నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఏజెన్సీలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయంతో సర్వే పూర్తి చేస్తే పెగ మార్కింగ్ చేయడానికి సులభతరమవుతుందన్నారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రగతిని సమీక్షిస్తూ ఇంతవరకు లబ్దిదారులకు ఇండ్లు అందజేసి నివాసమున్న దగ్గర అన్ని మౌలిక వసతులు కల్పించాలని, సింటెక్స్ వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేయాలని ఏజెన్సీలకు, ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. వివిధ దశలలో నిర్మాణం చివరి దశలో ఉన్న ఇండ్లకు ప్యానల్ బోర్డులు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు సెప్టిక్ ట్యాంక్, సీవరేజి లైన్, వాటర్ కనెక్షన్ ఇచ్చి ఏప్రిల్ నాటికి సాధ్యమైనన్ని ఇండ్లు అందించాలన్నారు. పిల్లికొట్టాల్, మనోహరాబాద్ ప్రాంతాల్లో నీటి ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని వెంటనే సింటెక్స్ ట్యాంక్‌లను ఏర్పాటు చేసి మంచినీటిని అందించాలని అధికారులకు సూచించారు.ఈ సమా వేశంలో నీటిపారుదల ఎస్ఈ యేసయ్య, ఈఈ శ్రీనివాస్‌రావు, గజ్వెల్ ఈఈ నారాయణ, దౌల్తాబాద్ ఈఈ రవీంద్ర కిషన్, డిప్యూటీ ఈఈలు, పంచాయతీ రాజ్ ఈఈ యుగంధర్ , డిప్యూటీ ఈ ఈ పాండురంగా రావు, విద్యుత్ ఎస్ ఈ జానకి రామ్, ఆర్‌డిఓలు సాయిరాం, శ్యామ్ ప్రకాష్, ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 31 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-మెదక్‌టౌన్



నేటి నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 13,616 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 6,999 కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6,086 మంది ఉన్నారని.. ఇందుకోసం జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరీక్షల కమిటీని నియమించారన్నారు. ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, నలుగురు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. విద్యా ర్థులందరూ తమ హాల టికెట్లను tsbie వెబ్‌సైట్‌లో నేరుగా డౌన్‌లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రాన్ని తెచ్చుకోవచ్చు అన్నారు. ఉదయం 9 గంటల తరువాత ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించరన్నారు. విద్యార్థులు ఉదయం 8 గంటల వరకే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా సిద్ధం కావాలని సూచించారు. హాల్ టికెట్‌లపై ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా పరీక్షకు అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. ఫీజుల పేరిట విద్యార్థులకు హాల్‌టికెట్‌లను నిలిపివేస్తే ప్రైవేట్ యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటా యన్నారు. విద్యార్థులు పరీక్షలను ఎదుర్కొనే క్రమంలో భయం, ఒత్తిడిని జయించడానికి ఇంటర్మీడియట్ బోర్డు టెలిమానస్ పేరిట సైకాల జిస్టులు సలహాలు పొంద టానికి టోల్ ఫ్రీ నెంబరు 14416 కి కాల్ చేసి సందే హాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరీక్షలపై ఎలాంటి సందేహాలున్న రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 040-24601010, 040-24655027, జిల్లా స్థాయి నోడల్ అధికారి కార్యాలయ కంట్రోల్ రూమ్‌ఫోన్ నెంబరు 7671033323, 9603615652కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. పరీక్ష సెంటర్లలో ఇన్విజిలేటర్లు, విద్యార్థులెవ్వరూ కూడా సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావొద్దన్నారు.పరీక్షలను సజావుగా జరపడానికి విద్యుత్, తపాలా, రెవిన్యూ, పంచాయతీ, మునిసిపల్, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

అధికారులు నిర్లక్ష్యం వీడాలి

నవతెలంగాణ-నర్సాపూర్



మెదక్ జిల్లాలో అధికారులు నిర్లక్ష్యం విడాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన నర్సాపూర్‌లో మాట్లాడారు. ధరణిలో రోజు రోజుకు నిర్లక్ష్యం మూల ంగా రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు. గత 3 నెలలుగా నూతనంగా రిజిస్ట్రేషన్ పూర్తయి ఎనా నేటికి నూతన పాస్ పుస్తకాలు రాకపోవడం విడురంగా ఉందన్నారు. రిజిస్టేషన్ పూర్తయి వాటికి 10 రోజులో పాస్ పుస్తకాలు వస్తాయని అధికారులు చెబుతున్నా. అవి రాకపోవడంతో రైతులు భయాందోళన చెందుతున్నారన్నారు. అనేకమంది రైతులు వారి వారసుల పౌతి పెట్టుకున్న కలెక్టర్ కార్యాలయం పెండింగ్ అని చెప్పడం అధికారుల పని తీరుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెనువెంటనే ధరణి సమస్యలు పరిష్కరించాలని.. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-నర్సాపూర్



వీధి కుక్కల పట్ల ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ మురళీధర్ యాదవ్ అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ, ప్రయి వేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులతో అంగన్వాడి టీచర్లకు వీధి కుక్కల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీధర్ యాదవ్ హాజరై మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో రోజురోజుకు ప్రజలపై పిల్లలపై వీధి కుక్కల, కోతల దాడులు ఎక్కువ అవుతున్నాయన్నారు. వాటి పట్ల ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చూడాలని వారికి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు అంగ న్వాడి టీచర్లకు సూచించారు. ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలపై వీధి కుక్కల దాడులు ఎక్కువైనందున పిల్లలను ఇంట్లో నుండి బయటకు రానివ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చి చిన్నపిల్లలను క్షేమంగా వారి ఇంటికి చేర్చే బాధ్యత అంగన్వాడి టీచర్, ఆయాలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కలు, కోతుల బెడదను నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ ఆధ్వర్యంలో రూపొంది ంచిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి జనార్దన్, ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఎంఈఓ బుచ్చా నాయక్, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, బుచ్చేష్ యాదవ్, లతా రమేష్, ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయలైన వేళ





నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలం యూపీఎస్ చెట్ల తిమ్మాయిపల్లిలో మంగళవారం స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ప్రధానోపాధ్యాయులుగా ఫర్హా మైమూన, ఎంఈఓగా శ్రావణి, డీఈవో మాధవి , ఆర్డిఓ గా బట్టి మౌనిక, కలెక్టర్ గా మనీషా, తహసీల్దారుగా రాంచరణ్, ఎంపిడిఓ సుజాత, ఉపాధ్యాయులుగా వర్షు భక్తియార్ ఖాన్, అజయ్, చిన్న మహేష్, ప్రవీణ్, మమత, సంజు, నందిని వ్యవరించారు. పాఠశాల హెడ్‌మాస్టర్ అక్బర్ పాషా, ఉపాధ్యాయులు బాల్‌రాజయ్య, సుధాకర్, రేణుక పర్యవేక్షించారు.

చేగుంట మండలంలోని పొలంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి.. ఉదయం ప్రార్థనా సమయం నుంచి పిల్లలకు వివిధ పాఠ్యాంశాలు, బోధనభ్యసన సామగ్రి వినియోగించి అర్థవంతంగా బోధించారు. ఉత్తమంగా బోధించిన విద్యా ర్థులను పాఠశాల చైర్మన్ అభినందించారు. ప్రధానోపాధ్యాయులు సిద్దిరాములు, ఉపాధ్యాయులు సుమలత, భాగ్యమ్మ పర్యవేక్షించారు.



చందాయిపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో కలెక్టర్‌గా జోయనాస్, డీఈవోగా చందన్ తేజ, ఎంఈఓగా ప్రణీత్, హెడ్మాస్టర్‌గా శ్రీకాంత్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహ రించి.. పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఊర్మిళ, ఉపాధ్యాయులు రాజశేఖర్, సురేందర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్‌శేఖర్‌రెడ్డి పర్యవేక్షణ చేశారు.

ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లపూర్ మున్సిపాల్టీ పరిధిలో గల చిట్కుల్ సర్పంచ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, ఎంఎస్ఆర్ యువసేన నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లపూర్ మున్సిపాలిటీ ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, స్టేషనరీ అందచేశారు. అనంతరం ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు మాట్లాడుతూ.. నీలం మధు పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌లు, స్టేషనరీ అందచేశామన్నారు. నీలం మధు జనహృదయ నేత అని.. బడుగు, బలహీనవర్గాలకు ఆశాజ్యోతి అన్నారు. నీలం మధు స్ఫూర్తితో తాము కూడా తమ వంతు సేవ చేయాలని అనుకుని.. అందరం కలిసి ఈ కార్యక్రమం చేశామన్నారు. దీనికి సహకరించిన ఉపధ్యాయులకు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాటిమిధి పాండు, కురుమ, రవి చారి, బిక్షపతి, ధరణి రాజు, నరసింహ, సురేష్ ముదిరాజ్, నవీన్, కిరణ్, కృష్ణమ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన జిన్నారంలో మంగళవారం ఎస్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే పటాన్‌చెరు నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ.. ఊట్ల గ్రామంలో పుస్తెమెట్టల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంఆర్ యువసేన నాయకులు సుంకర బోయిన మహేష్ మాట్లాడుతూ.. నీలం మధు మధు ముదిరాజ్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవిలో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

జిన్నారం పోచమ్మ గుడి నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ, సహకారంతో మండల కేంద్రమైన జిల్లాలో పోలీస్ స్టేషన్ ఎదురుగా పునర్ నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయం పనులను మంగళవారం జిన్నారం మాజీ ఎంపీటీసీ అంతరెడ్డిగారి శ్రీనివాస్‌రెడ్డి జిన్నారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రతినిధులు ప్రత్యేకంగా పరిశీలించారు. పనులు చురుకుగా కొనసాగుతున్న జిన్నారం పోచమ్మ ఆలయ పునర్ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయాంటూ సంతోషం కలిగిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి వెంట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఏర్పుల లింగం, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు నాగులూరి నర్సింలు, గోపగోని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట నర్సింగ్ రావు, తొర్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి రూ.50 వేల సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని నల్లవల్లి గ్రామానికి చెందిన రాగులా మల్లయ్య, నర్సమ్మ దంపతుల కొడుకు కొండయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కొండయ్యకు ముగ్గురు పిల్లలు ఉండగా.. చిన్న గుడిసెలో వారు బతుకు ఈడుస్తున్నారు. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ దూమడుగు శంకర్, గ్రామ వార్డు సభ్యుల చేతుల మీదుగా అందజేయించారు. వార్డు సభ్యుడు ఫయాజ్ షరీఫ్, టీఆరెస్వీ మండల అధ్యక్షుడు కనోజి రాము, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్, రవి రాధిక, నాయకులు అశోక్ గౌడ్, బాలయ్య , జైపాల్, చాకలి దాసు, శ్రీనివాస్, రాగులా నవ తేజ్, చెన్నపురం శివ, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-చేర్యాల

ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంలాంటిదని బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివ గారి అంజయ్య అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన పొన్నం పుష్ప-శ్రీనివాస్‌కు జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.60 వేల చెక్కును మంగళవారం ఆమెకు అంజయ్య అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎవరయినా అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందితే ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు చింతల రవి, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ చింతల పర్శరాములు,బీఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు యాట భిక్షపతి, పొన్నం పరమేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం స్వయం పాలన దినోత్సవంను నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వృత్తిని స్వీకరించారు. స్వయం పాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా డిఇఓ గా పి.జశ్వంత్,ఎంఇఓ గా అరుణజ్యోతి, ప్రధానోపాధ్యాయురాలుగా మైత్రి, ఉపాధ్యాయులుగా నందిని ,అంజలి, పవన్, ప్రదీప్, పి ఈ టి గా పవన్ మరియు పాఠశాల అటెండర్ గా విష్ణు విధులు నిర్వహించారు.మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్,మేనక ,విజయలక్ష్మి, కవిత, పుష్పలత, రఘురాములు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద పెళ్లికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామంలో నిరుపెద కుటుంబానికి చెందిన పెరుమని లక్ష్మీ-వెంకటయ్యల కుమార్తె రేఖ వివాహానికి మంగళవారం శనిగరం భూలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్, ఉపాధ్యాయులు శనిగరం కనకయ్య 50 కేజీల బియ్యాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో భూలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు అంజనీ ప్రసాద్, వార్డ్ సభ్యులు పాపిగారి నరేష్, దేవులపల్లి గణేష్, కుల పెద్దలు దేవులపల్లి హరిబాబు, సిద్ధయ్య, రాంచంద్రం, భిక్షపతి, బాలరాజు, చంద్రం, కనకరాజ్, శంకరయ్య, నరేష్ పాల్గొన్నారు. వెంకటయ్య కుటుంబ సభ్యులు కుల పెద్దలు, భూలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్ఓసీ అందించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట మండల కేంద్రానికి చెందిన కొంగరి నారాయణ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో అతని అనారోగ్య విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు మంద యాదగిరిల సహకారంతో కొంగరి నారాయణకు ప్రభుత్వం రూ.1.50 లక్షలు మంజూరు చేయించి బాధితునికి చెక్కును అందజేశారు . కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు లింగం వార్డు సభ్యులు తుమ్మ గోపి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



నవతెలంగాణ-నంగునూరు

కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ రైతు ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి,సిద్దేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ మద్దూరు

ధూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన సూరంపల్లి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతురాలి కుటుంబాన్ని సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గౌరబోయిన నరసింహులు చొప్పరి రాజు భాష బోయిన నర్సింలు చొప్పరి కనకయ్య చిగుళ్ల సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన



నవతెలంగాణ జగదేవపూర్

మండలం పరిదిలోని క్షయ వ్యాధి మరియు ఆరోగ్య మేళా సందర్భంగా జగదేవపూర్ మహిళా సమావేశంలో క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. వ్యాధి ఎలా వస్తుంది దాని లక్షణాలు పై వివరించారు. దానికి అవసరమైన చికిత్స పై కూడా వివరాలు తెలిపారు.అనంతరం మహాత్మగాంధీ జ్యోతి బాపులే బాలికల రెసిడెన్సియల్ పాటశాల లో విద్యార్థినులకు కూడా ఈ వ్యాధి పట్ల అవగహన కల్పించటం జరిగింది.విద్యార్థులకు వ్యాధిపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జితేందర్ రెడ్డి,,సురేశ్ కుమార్ ఆశా కార్యకర్తలు స్వరూప , కవిత సమాఖ్య సంఘాల మహిళలు,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- పరీక్షకు హాజరుకానున్న 22,622 మంది విద్యార్థులు
- 41 సెంటర్ల వద్ద 144 సెక్షన్, ఏర్పాటు పూర్తి చేసిన అధికారులు



నవతెలంగాణ - సిద్దిపేట

నేటి నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా 22, 622 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. విద్యార్థులకు సెంటర్ల వద్ద అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి సూర్యప్రకాష్ తెలిపారు. జిల్లాలోని 41 సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు.



ఉదయం 8 గంటల నుండి అనుమతి

నేటి నుండి ఏప్రిల్ 4 వరకు జరుగు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా 12 గంటలకు ముగుస్తున్నాయి. కానీ విద్యార్థులను ఒక గంట ముందు నుండే సెంటర్ లోకి అనుమతిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి 8: 45 వరకు విద్యార్థులు సెంటర్లోకి రాగానే అక్కడ ఉన్న ఇన్విజిలేటర్లు విద్యార్థులకు ఓఎంఆర్ షీటు, మెయిన్ ఆన్సర్ బుక్ లేట్ ఇచ్చి వాటిని పంచ్ చేసి, స్టిక్కర్లు అతికించడం జరుగుతుంది. 8:45 నుండి 9 గంటల వరకు విద్యార్థులను సెంటర్లోకి అనుమతించడం జరుగుతుంది కానీ, దీనిని గ్రేస్ పీరియడ్ గా పరిగణించి, ఈ సమయంలో రెగ్యులర్ గాఎవరైనా విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారో చూసి, వారిని నిశితంగా పరిశీలించడం జరుగు తుంది. 9 గంటల దాటిన తర్వాత విద్యార్థులను సెంటర్లోకి అనుమతించారు.

41 సెంటర్లు

జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థుల కోసం 41 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరంలో జనరల్ విభాగంలో 8030 మంది, ఒకేషనల్ లో 3136 మంది, ద్వితీయ సంవత్సరంలో జనరల్ లో 8316 మంది, ఒకేషనల్ లో 3140 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో మొత్తం 22,622 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కానీ 40 సెంటర్లలో ఈనెల 29 నాటికి పరీక్షలన్నీ పూర్తి కాగా, కేవలం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మాత్రమే నాలుగో తేదీ వరకు విద్యార్థులు లాంగ్వేజ్ పరీక్షలను రాయనున్నారు.

1100 మంది ఇన్విజిలేటర్లు

41 సెంటర్లలో 41 మంది చీఫ్ సూపరిండెండెంట్, డిపార్మెంటల్ అధికారులను పరీక్షల నిర్వహణ కోసం అధికారులు నియమించారు. 1100 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఒక డి ఈ సి టీమ్, ఆరుగురితో సెట్టింగ్ స్క్వాడ్, 8 మంది కస్టోడియన్స్ నియమించి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. సెంటర్లో మంచి నీరు, వెలుతురు , గాలి వచ్చే విధంగా, ఫర్నిచర్ ఉండే విధంగా సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తున్నారు. అనారోగ్య సమస్యలు వస్తే పరిశీలించడానికి ఒక ఏఎన్ఎం ను కూడా సెంటర్లో వద్ద ఉంచనున్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు వస్తే జిల్లా హెల్ప్ లైన్ నంబర్లు 9985128599, 9949330199 ఏర్పాటు చేశారు. అలాగే మానసిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థుల కోసం కమిషనర్



ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ వారు ఒంటరితనం, ఓటమి భయం, ఒత్తిడి ఆందోళన, వ్యసనాలకు బానిస కావడం, జ్ఞాపక శక్తి సమస్యలు, పరిక్షలంటేభయం ఇలాంటి సమస్యలు ఉంటే టెలి మానస్ హెల్ప్ లైన్ నంబర్ 14416 సంప్రదించి సమస్యలను దూరం చేసుకోవడానికి ఏర్పాటు చేశారు.

విద్యార్థులు ఇబ్బందులు పెడితే చర్యలు

పరీక్షల ప్రశాంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. ఫీజుల విషయంలో హాల్ టికెట్లను విద్యార్థులకు ఇవ్వకుండా ఇబ్బందుల గురిచేస్తే ఆ విద్యా సంస్థలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్లైన్ ద్వారా కూడా డౌన్లోడ్ చేసుకొని నేరుగా పరీక్షలకు హాజరు కావచ్చు. పోలీసులు, రెవెన్యూ , విద్యుత్, పోస్టల్, ఆర్టీసీ అధికారుల సహకారంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తాం. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయండి. విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్.



– సూర్య ప్రకాష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. ప్రథమ సంవత్సర విద్యార్థులు 141, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 180 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షకు గంట ముందే సెంటర్ కు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించమన్నారు.

నవతెలంగాణ మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 15 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్డెంట్ శ్రీనివాసరాజు మంగళవారం విలేకరుల తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష టైం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని ఆయన తెలిపారు పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8 గంటల లోపు పరీక్ష కేంద్రాల్లో ఉండాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని ఆయన తెలిపారు ఫస్ట్ ఇయర్ పరీక్ష రాసే విద్యార్థులు 170 మంది సెకండ్ ఇయర్ 153 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని ఆయన తెలిపారు పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు పరీక్ష కేంద్రానికి వచ్చే విద్యార్థులు మొబైల్ ఫోన్స్ తీసుకురావద్దని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ డివో సదాశివ అధ్యాపకులు అమరేందర్ రాజశేఖర్ కిరణ్ నవీన్ శ్రీనివాసులు ఖాలేదు దేవయ్య బాల సిద్దయ్య పాల్గొన్నారు

అనారోగ్యంతో చేబర్తి మాజీ సర్పంచ్ ఊడేం బాల్ రెడ్డి మృతి

- అంత్యక్రియలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన ఉమ్మడి చేబర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఊడేం బాల్ రెడ్డి(65)అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృధు స్వభావి, అజాతశత్రువు, అందరితో కలసి మెలసి ఉండే బాల్ రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.2006లో ఉమ్మడి చేబర్తి సర్పంచ్ గా భారి మోజారిటితో గెలుపొందారు. చేబర్తి, నర్సన్నపేట, గణేష్ పల్లి గ్రామాల అభివృద్ధి కోసం పనిచేశారు. మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్,మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,నర్సన్నపే ఎంపీటీసి గోలి నరేందర్, పరామర్శించి,అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సన్నపేట సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు అశోక్, గణేష్ పల్లి సర్పంచ్ మంజుల శ్రీరాములు, ఇప్పగూడెం సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి,తదితరులున్నారు.

పాము కాటుతో గేదె మృతి



నవతెలంగాణ-దుబ్బాక

పాముకాటుతో గేదె మృతి చెందిన ఘటన దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 6 వ వార్డులో మంగళవారం జరిగింది. స్థానికులు,9 వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి తెలిపిన వివరాలు... ఇదే వార్డుకు చెందిన లోకని శ్రీనివాస్ తండ్రి చంద్రయ్య వేరొకరి పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ తనకున్న మూడు పాడి గేదెలిచ్చే పాలు అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారు. మంగ ళవారం ఉదయం తను కౌలు చేస్తున్న పొలం వద్ద గేదెలను ఉంచగా అం దులో ఒక గేదె పాము కాటుకు గురై మృతి చెందింది. సుమారు రూ.70 వేల గేదెను నష్టపోయినట్లు బాధిత రైతు శ్రీనివాస్ ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన గుర్రాల విజయ్(32) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, ఎంపీపీ పాండు గౌడ్ ,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్ అరుణ నర్సింలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, మర్కుక్ మండల్ బీఆర్ఎస్ బి సి సెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు,గుర్రాల శ్రీను, కరుణాకర్,భాస్కర్ కుమార్,శ్రీను భాస్కర్ మత్సకార్మిక సంఘము అధ్యక్షుడు కనకయ్య,మర్కుక్ మండల్ బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు కుమార్, మల్లేశ్ ,మహేందర్,గణేష్ బలరాం స్వామి బాను తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ గ్రామానికి చెందిన పిట్టల మల్లయ్య (55) ఇటీవల మృతి చెందాడు. మంగళవారం వర్ధరాజ్ పూర్ మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. గొడుగు అంజనేయులు, సాయిబాబ, పిట్టల మోహన్, మీసాల నర్సయ్య,అంతని కనకయ్య,తదితరులున్నారు.

పోటీ పరీక్షలకు ప్రోత్సహం

- సిద్దిపేట గ్రంథాలయం లో చదువుకొనే యువతి యువకులకు మంత్రి హరీశ్ రావు చొరవతో 400 మందికి ప్రతి రోజు భోజనం



నవతెలంగాణ - సిద్దిపేట

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులు ఎక్కువమంది పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటూ, పరీక్షలకు సిద్ధమవుతున్నారు. అక్కడికి చదువుకోవడానికి వచ్చే వారికోసం మంత్రి హరీశ్ రావు భోజనం పెట్టిస్తానని చెప్పి.. తెల్లవారి నుండి భోజనం పెట్టించడం అమలు చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట ఇచ్చాడు అంటే ...అయనకి ఆలోచన వచ్చింది అంటే ఆచరణ లో కి రావడం.. అమలు పరచడం వెంటనే అవుతుందనడానికి గ్రంథాలయ విద్యార్థులకు భోజనం పెట్టించడమే నిదర్శనం. నిన్న సిద్దిపేట పర్యటన లో భాగంగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయం ను సోమవారం రాత్రి మంత్రి సందర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న యువతి యువకులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. లైబ్రరీ ఎలా ఉపయోగ పడుతుంది.. మీకు అవ సరం అయిన బుక్స్ ఉన్నాయా... 6 నెలల పాటు భోజనం పెట్టించాను, మళ్ళీ భోజనం పెట్టిస్తాను.. మీరు బాగా చదువుకొని.. మీ తల్లి తండ్రులకు.. సిద్దిపేట కు మంచి పేరు తేవాలని సూచించారు. మీరు మంచిగ చదువు కోవాలి అని ఇంత మంచి గ్రంథాలయం ఏర్పాటు చేసానని.. ప్రతి రోజు బోజనం ఏర్పాటు చేస్తానని మంత్రి వారికి చెప్పారు.. ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. 24 గంటల పాటు గ్రంథాలయం లో చదువు కోవచ్చు ఎలాంటి ఇబ్బందులు ఉండవు అని చెప్పారు. ఈ సందర్భంగా యువతి యువకులు మంత్రి థ్యాంక్స్ చెప్పారు. ఇంత మంచి గ్రంథాలయం ఏర్పాటు కావడం, భోజనం పెట్టడం మాకు ఎంతో ప్రోత్సాహం ఆత్మవిశ్వాసం నింపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

నిన్న చెప్పాడు.. నెడు చేశారు..

సోమవారం రాత్రి గ్రంథాలయం కి మంత్రి వచ్చి రేపటి నుండి భోజనం పెట్టిస్తా అని చెప్పారు. మంగళవారం గ్రంథాలయ జిల్లా చైర్మన్ లక్ష్మీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాంలు భోజనం వడ్డించడాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచి, ఇటు వారికి భోజనం ఏర్పాటు చేయడంతో విద్యార్థులలో సంతోషం వ్యక్తమయ్యాయి.

పురుగుమందుల పిచికారీలో జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

పురుగు మందులు పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పలగూడెం గ్రామంలో జీవాగ్రో ప్రైవేటు లిమిటెడ్ వారి అధ్వర్యంలో మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డితో కలిసి మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన మందుల ద్రావణం శరీరంపై పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. శరీరాన్ని కప్పే రక్షణ దస్తులు ధరించాలని, ముఖానికి మాస్క్, చేతులకు గ్లౌస్‌లు వేసుకోవాలన్నారు. పంటలకు రసాయన మందులు పిచికారీ చేసే సమయంలో పొగతాగడం, నీరు తాగడం, తినడం చేయరాదన్నారు.రసాయన మందు పిచికారీకి ముందే స్ప్రేయర్ల పనితీరును పరీక్షించాలని, మందులను చేతితో కలుపకూడదని, కర్రను వినియోగించాలన్నారు. ఆహార పదార్థాలతో పాటు రైతులు కీటక నాశిని మందులను వెంట తీసుకుపోరాదన్నారు. పురుగుమందు డబ్బాలను పిల్లలకు అందకుండా భద్రపర్చాలని, రసాయన మందులు వియోగించే ముందు పురుగు మందులపై ఉండే వివరాలను రైతులు పరిశీలించాలన్నారు. గాలివీచే దిశలోనే మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలన్నారు. స్ప్రేయర్ నాజిల్‌ను శుభ్రపర్చేందుకు నోటితో ఊదరాదని,ప్రమాదవశాత్తు మందు కండ్లల్లో పడితే వెంటనే శుభ్రమైన నీటితో కడగాలని సూచించారు. ఖాళీ మందు డబ్బాలను గుంతతీసి పూడ్చాలేతప్ప,ఇతర అవసరాలకు వాటిని వినియోగించరాదన్నారు. రసాయన మందులు పిచికారీ చేసిన వెంటనే సబ్బుతో స్నానం చేసి దుస్తులను శుభ్రపర్చుకోవాలన్నారు. విషప్రభావం కలిగిన వ్యక్తులకు ప్రాథమ చికిత్స చేసి, వైద్యుడి వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాలాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జీవాగ్రో కంపెనీ ప్రతినిధి నరోత్తమ్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి రజినీకాంత్ రైతులు,తదితరులున్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జిగా నియామకమయ్యారు. రాబోయే మూడు నాలుగు నెలలు విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు 33 జిల్లాలకు ఇన్చార్జిలను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బాధ్యతలను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డికి అప్పగించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ వద్ద మంచి పేరు తెచ్చుకున్న యాదవ రెడ్డి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీకి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. బోనగిరి యాదాద్రి జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ అధ్యక్షులను సమనీయం చేసి ముందుకు వెళ్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ల ఆదేశాలు సూచనలు పాటిస్తూ పార్టీ కార్యక్రమాల పిలుపులను విజయవంతం చేస్తామన్నారు. యాదాద్రి భువనగిరి పార్టీ బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మంత్రి హరీష్ రావు లకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలి



నవతెలంగాణ జగదేవపూర్

రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు 3 నెలల నుండి జీతాలు లేక తీవ్రఇబ్బందులకు గురవుతున్నారని విషయం తెలుసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు తిగుల్ గ్రామ కార్యదర్శి మరియు స్థానిక మండల ఎంపిడిఓ ఆఫిసర్(సీనియర్ అధికారి) సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బీఎస్పీ జిల్లా నాయకుడు ఓం ప్రకాష్, నియోజకవర్గ నాయకుడు,కర్ణాకర్, నవీన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారి పక్షాన ఆలోచించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సఫాయి కార్మికుల పెండింగ్ లో ఉన్న 3 నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని తెలిపారు. కార్మికుల కు వారంలో ఒకరోజు సెలవు దినం ప్రకటించాలని అన్నారు. వారికి గౌరవవేతనంగా నెలకు 15,000 రూ డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా వారి జీతభ త్యాలు పెంచాలని అన్నారు. ప్రభుత్వం కు పరిపాలనా పై ఉన్న శ్రద్ధ పారిశుద్ధ్య కార్మికుల పట్ల లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, అనిల్ మరియు కారోబర్,కార్మికులు పాల్గొన్నారు.

మహంకాళి దేవాలయాల అభివృద్ధికి కృషి


- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

మహంకాళి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం మహంకాళి దేవస్థానం వార్షికోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల కృషితో దేవాలయ అభివృద్ధికి చేయూత అందిస్తానన్నారు. మంకాలమ్మ కృపతో వచ్చే ఎన్నికల్లో సైతం బి ఆర్ ఎస్ పార్టీ మూడోసారి అధికారం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి తో ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గ్రామీణ దేవాలయాలు కూడా ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేస్తుందన్నారు.

ఆల్ ది బెస్ట్



నవ తెలంగాణ - సిద్దిపేట

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థులకు మంత్రి హరీశ్ రావు ఆల్ ది బెస్ట్ చెప్పారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని, మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి, మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని, పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి, వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో సిద్దిపేట జిల్లా అగ్రస్థానంలో నిలపాలని అన్నారు.


భద్రాద్రిలో సీతారాముల విగ్రహాలకు పూజలు



నవతెలంగాణ-రాయాపోల్

రాయపోల్ మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించే నూతనంగా నిర్మిస్తున్న దేవాలయంలో సీతారాముల కల్యాణం మహోత్సవానికి నూతన ఉత్సవ విగ్రహాలకు మంగళవారం భద్రాద్రి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కరుణాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల దేవాలయంలో ప్రతిష్టించే సీతారాముల విగ్రహాలకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందన్నారు. ముందుగా గోదావరిలో జలాబి అభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రామయ్య సన్నిధిలో ఉంచి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పూజ కార్యక్రమాల్లో భద్రాచలం ఆలయ సూపింటెండెంట్ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ జానకి రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ సత్తయ్య, అర్చకులు విఠల నరసింహ రామశర్మ, నందగిరి శ్రీనివాస్ శర్మ, శ్యామ్ శర్మ, శ్రీనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సింగూరు గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



నవ తెలంగాణ పుల్కల్

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల కోసం లక్షల రూపాయలు వెచ్చించి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు ఇట్టి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల క్రీడల లో సింగూరు గురుకుల పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారు అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గురుకుల పాఠశాలలో 6 నుండి 9 వ తరగతి వరకు నూతన విద్యార్థు లు ఈనెల 16 నుండి బ్యాక్లాగ్ సీట్ల కోసం గురుకుల విద్యాలయ సంస్థ దరఖాస్తులను కోరుతుందన్నారు ఆసక్తి గలవారు ఆన్లైన్ పద్ధతిలో మీసేవ కేంద్రాల్లో కానీ ఇంటర్నెట్ సెంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు చివరి తేదీ ఈనెల 16 వరకు ఉంటుందన్నారు అలాగే 6 నుండి 9వ తరగతి బ్యాక్ లాక్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16వ తేదీన అలాగే 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న నిర్వహించనున్నామన్నారు ఆసక్తిగల విద్యార్థులు పైన తెలిపిన తేదీలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

పేరు ఒకచోట.. చదువు మరోచోట

- మంజూరై ఏడు ఏండ్లైనా ప్రారంభించని జ్యోతిబాపూలే పాఠశాల
- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- రాష్ట్ర కాంగ్రెస్ ఫిషర్మెన్ సెక్రటరీ గౌటీ బాబేష్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండల కేంద్రంలో జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల మంజూరై ఏడు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు స్థల సేకరణ చేయకపోవడం సిగ్గుచేటని రాష్ట్ర కాంగ్రెస్ ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారాయణరావుపేట మండల కేంద్రానికి జ్యోతిబాపూలే ఏడు సంవత్సరాల క్రితం 15 కోట్ల రూపాయలతో మంజూరు అయిందని, అయితే తాత్కాలికంగా సిద్దిపేటలోని ఎల్లంకి కళాశాలలో ప్రభుత్వం మూడు నుంచి నాలుగు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అద్దెకు తీసుకొని బోధన కొనసాగిస్తున్నారని తెలిపారు. పేరుకే నారాయణరావుపేట చదువు ఎల్లంకి కళాశాలలో అన్నట్లు ఉందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అధికారులు ప్రజాప్రతినిధులు ఎలాంటి స్థల సేకరణ చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది గురవుతున్నారని అన్నారు. ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. మంత్రి హరీష్ రావు దీనిపై స్పందించి పాఠశాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు .



అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవ తెలంగాణ- గజ్వేల్

అందరి సహకారంతోనే ఉమామహేశ్వర ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, ఆలయ కమిటీ కన్వీనర్ కాల్వ శ్రీధర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం దేవాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పురాతన దేవాలయం శ్రీ సీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతంగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ రూ.5 కోట్లు మంజూరు చేయడంతో అధునాతన మందిరం నిర్మాణం అవుతుందని, మంచి రోజులు రోజులు ఉన్నాయని వేద పండితులు సూచించిన ముహూర్తానికి విగ్రహ ప్రతిష్ట జరిగిందని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమాన్ని ప్రసార మాధ్యమాలలో చక్కగా ప్రచారం చేసినందుకు జర్నలిస్టులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పురోహితులు రాజు పంతులు,



మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ సీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింగరావు, ఆలయ కమిటీ సభ్యులు నేతి చిన్న సంతోష్, గంశెట్టి రాజు, అత్తెల్లి శ్రీనివాస్,కైలాస ప్రభాకర్, మరుమాముల ఓంకార్, జంగం రమేష్, బాల కుమార్ సుంకరి, తూం శ్రీధర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ జగదేవపూర్

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలం పరిధిలోని రాయవరం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై కృష్ణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం రాయవరం గ్రామానికి చెందిన సిద్దులూరి గణేష్ 32 అనే వ్యక్తి తన వ్యవసాయ పొలం వద్ద గల చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. గత కొంతకాలంగా కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తి భార్యాభర్తల మధ్య స్వల్ప తగాదాలు జరగడంతో మనస్థాపానికి గురైన గణేష్ బావి దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి అక్కడ గల చింతచెట్టుకు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పక్క రైతులు చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



నవ తెలంగాణ - అమీన్ పూర్

అంధత్వ సమస్యల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు బంధంకొమ్ములో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ బిజిలి రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని ప్రతివాడు కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ కాంప్లెక్స్ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డి కరీమొద్దీన్ చేతుల మీదుగా పలువురు ఉపాధ్యాయులను మంగళవారం ఘనంగా సన్మానించారు. గజ్వేల్ మండల స్థాయి టిఎల్ఎం మేళాలో కాంప్లెక్స్ నుండి జిల్లా స్థాయికి ఎన్నికైన ఉపాధ్యాయులు పాపిరెడ్డి యుపిఎస్ దాచారం , కే హరిప్రసాద్ యుపిఎస్ కొలుగూరు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తర్వాత కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా కరీముద్దీన్ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పి తిగుళ్ల లింగం గౌడ్ ,సి ఆర్ పి రమేష్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రికెట్ అభివృద్ధికి సహకరించాలి



నవతెలంగాణ - సిద్దిపేట

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సింగల్ కమిటీ మెంబర్ జస్టిస్ నాగేశ్వర్‌రావును మర్యాదాపూర్వకం కలిసి, తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగిందని సిదిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ తెలిపారు. ఆయనతోపాటు క్రికెట్ క్రీడాకారుడు జమ్మూ ఉన్నారు.

విలేకరిపై బీఆర్ఎస్ నాయకుడి దాడి సిగ్గుచేటు

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

సమాజం కోసం నిర్విరామంగా కృషి చేసే పత్రిక విలేకరులపై దాడి చేస్తే ఖబడ్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా అని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రాచకొండ హెచ్చరించారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తప్పుని ప్రశ్నిస్తే విలేకరిపై దాడి చేస్తారా అని బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. కొండపాక మండలానికి సంబంధించిన సూర్య దినపత్రిక విలేకరి బందారం బాల్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు దాడి దారుణమన్నారు. పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు చేసిన దాడిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దుద్దెడ శివారులోని మహదేవ్ కాటన్ మిల్ లో ఒక క్వింటాల్ కు 75 కిలోలు మాత్రమే తప్పుడు తూకం వేస్తూ రైతులకు మోసం జరుగుతుందని విలేకరి గమనించడం తప్పు అన్నారు. రాజంపేట రైతు గుర్తించి విలేకరులకు సమాచారం అందించారని ఈ సందర్భంగా అక్కడికి వెళ్లి సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి రైతు సమస్యలకు పరిష్కారం దిశగా అవిలేఖరి ప్రయత్నం చేశారన్నారు. సమస్య పరిష్కరించి అక్కడి నుండి తిరిగి వెళు తున్న సమయంలో సూర్య విలేకర్ బాల్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకుడు సురేందర్ రావు ఇష్టాను సారంగా దూషిస్తూ , దాడి చేసినట్లు తెలిసిందన్నారు. సమస్యల పరిష్కారానికి వెళ్లిన మీడియా మిత్రులపై చేయి చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల సమస్యలను అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం , అధికారులు పరిష్కరించాల్సింది పోయి బిఆర్ఎస్ నాయకులే రైతులకు మోసం చేయడం ఈ ప్రభుత్వానికి సరికాదన్నారు. అధికారం లో ఉన్నాం మేము ఏమి చేసిన నడుస్తుందని ప్రజలను, రైతులను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోం అన్నారు. అక్కడ సమస్య పరిష్కారానికి వెళ్లిన మీడియా మిత్రులపై ఇష్టానుసారంగా మాట్లాడుతూ దాడి చేయడం సిగ్గుచేటన్నారు .సమాజ నిర్మాణం కోసం కష్టపడుతూ పనిచేస్తున్నటువంటి విలేకరులను కంటికి రెప్పల కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని పార్టీల నాయకుల పై ప్రజలపై ఉందన్నారు. నిష్పక్షపాతంగా పనిచేస్తున్న పత్రిక సోదరుల పైన దాడి చేయడానికి ఎవరికి అధికారం లేదన్నారు.ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చిన రాత్రి అయిన పగలు అయిన అందరి కంటే ముందు వెళ్లి సమస్య పరిష్కరములో వల్ల పాత్ర పోషించిన పత్రిక వల్ల పైన దాడి చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. దాడి చేసిన బూర్గుల సురేందర్ రావు బేషరతుగా బహిరంగంగా సోదరుడు బాల్రెడ్డి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరిగితే సహించేది లేదన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



నవతెలంగాణ-తొగుట

అప్పుల బాధతో అప్పనపల్లి ఎల్లం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని వివేకానంద యూత్ అధ్యక్షుడు శేరుపల్లి అంజనే యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని రాంపూర్ గ్రామనికి చెందిన అప్పనపల్లి ఎల్లం ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతుని కుటుంబ సభ్యులకు వివేకానంద యూత్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం, వ్యవసాయం కోసం చేసిన అప్పులు,పెండ్లి చేయవలసి కూతురు గురిం చి మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు.యువరైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబం వీధిన పడిందని అన్నారు. ఆత్మహత్య చేసుకోవడంతో అప్పులు తీరవని బతికి సాధించాలని సచ్చి సాదిం చేది ఏమి లేదన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానం ద యూత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు లచ్చోళ్ళ నర్సింలు, కార్యదర్శి తోయేటి వెంకటేష్,యూత్ సభ్యులు,తదితరులు ఉన్నారు.

మహిళలకు సన్మానం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉల్లెంగల ఏకానందం, మాజీ జెడ్పీటీసీ ఉల్లెంగల పద్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం గ్రామంలో ఏకానందం దంపతులు మహిళలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారికి బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ దొందూదొందే



నవతెలంగాణ-దౌల్తాబాద్

బీజేపీ, బీఆర్ఎస్ దొందూదొందే అని మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గువ్వలేగి గ్రామంలో ఆయన ఆత్మగౌరవ యాత్ర చేపట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ ధనాన్ని దోచుకొని కుబేరులు అవుతున్నారు తప్ప సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. స్వరాజ్యం వస్తే మా బతుకులు బాగుపడతాయని నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ భద్రత లభిస్తుందన్న ఆశయం నీరుగారిపోయిందన్నారు. కేవలం కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి తప్ప నిజమైన ఉద్యమకారునికి పదవులు లేవన్నారు ముత్యం రెడ్డి వేసిన రోడ్లు గుంతల మాయమైతే కనీసం తట్టెడు మట్టి కూడా పోయడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. కార్యక్రమంలో టి పి సి సి ఆర్గనైజర్ కర్నాల శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బందారు లాలు, తాజా మాజీ ఎంపీటీసీ స్వామి, అన్నా రెడ్డి గారి సంపత్ రెడ్డి, సుధాకర్, భద్రయ్య ప్రవీణ్, జనగాం మల్లారెడ్డి పాల్గొన్నారు.

దుద్దెడకు రైలు కూత



నవతెలంగాణ కొండపాక

కొండపాక మండలం దుద్దెడ వరకు మంగళవారం రైలు నిర్మాణ పనుల్లో భాగంగా ట్రాయల్ గా ప్రయాణం చేసింది. కొంతకాలం నుంచి రైలు రవాణా కోసం నిర్మాణం పనులు జరుగుతున్నాయి. దీనిపై మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ కనపరిచి పనులు వేగవంతం అయ్యేలా కృషి చేశారు. ఇటీవల రైల్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొన్ని రోజుల క్రితం కుకునూరుపల్లి శివారులోని కొడకండ్ల వరకు రైలు వచ్చి వెళ్ళింది. కుకునూరు పల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పనులు సాగుతుండడం మిగతా చోట్ల పట్టాలు వేయడం జరుగుతుంది. దాదాపు పట్టాలు వేశారు. కుకునూరు పల్లి వద్ద పనులు పూర్తి కావడంతో మంగళవారం నిర్మాణ పనుల్లో భాగంగా రైలు దుద్దడవరకు వచ్చి వెళ్ళింది. రైలు వచ్చిన విషయాన్ని స్థానికులు చూసి సంబరపడ్డారు. మార్చి చివరి వరకు పూర్తి పనులు జరిగేలా అధికారులు పనులు చేపడుతున్నారు.



ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య





నవతెలంగాణ కొండపాక

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం కొండపాకలో చోటు చేసుకుంది. ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన ప్రకారం కొండపాకకు చెందిన ఎర్రబోయిన లక్ష్మీనారాయణ(45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్యా ఇద్దరు కొడుకులు ఉన్నారు . ఆయన కొన్ని సంవత్సరాల నుంచి ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. దాంతో ఆయన కలత చెంది మద్యానికి బానిస అయ్యాడు. తాగుడుకు అలవాటు పడిన ఆయన అనారోగ్యానికి గురయ్యాడు. మంగళవారం ఇంటి నుంచి పాలు తీసుకు వస్తానని చెప్పి వెళ్ళాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన కొండపాక శివారులోని చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లక్ష్మీనారాయణ చెట్టుకు ఉరివేసుకున్న విషయాన్ని చూసిన పరిసర ప్రాంతం వారు ఆయన కుటుంబ సభ్యులకు తెలిపారు . లక్ష్మీనారాయణ భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మృతుని కుటుంబానికి మంత్రి హరీష్ రావు ఆర్థిక సాయం

ఆర్థిక ఇబ్బందులతో లక్ష్మీనారాయణ ఆత్మహత్య చేసుకు న్న విషయం తెలుసుకుని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మృతుని కుటుంబానికి బక్రీ చెప్పాలా గ్రామస్తులు కొండల్ రెడ్డి, ఎంపీటీసీ, నాయకులతో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు

జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ కొండపాక

కొండపాక మండల సూర్య దినపత్రిక విలేకరి పై దాడి సంఘటనన హేయమైన చర్య అని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. మంగళవారం కొండపాక మండల పరిధిలోని మహదేవ్ పత్తి మిల్లులో తూకంలో జరిగిన అవకతకలపై గొడవ జరుగుతుందని తెలుసుకుని అక్కడికి వెళ్లిన జర్నలిస్టులను ఈ వార్త రాయొద్దంటూ నానా రకాల బూతు మాటలు తిడుతూ, జర్నలిస్టుపై దాడి చేసిన మహదేవ్ కాటన్ ఇండస్ట్రీస్ (పత్తిమిల్లు)యాజమాన్యంపై, జర్నలిస్ట్ పై దాడి చేసిన బూర్గుల సురేందర్రావు పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్న విలేకర్ల పై దాడులు చేయమంటే సిగ్గుమాలిన చర్య అన్నారు. సూర్య దినపత్రిక రిపోర్టర్ కు సిఐటియు మండల కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు.

జర్నలిస్టుపై దాడి చేసిన వ్యక్తిపై కేసు

జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వ్యక్తిపై సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సీఐ భానుప్రకాష్ తెలిపారు. త్రీ టౌన్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. జప్తి నాచారం మధిర గ్రామమైన దోమలోనిపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు వారు పండించిన పత్తి పంటను అమ్ముకునేందుకు సోమవారం దుద్దెడ శివారులోని మహదేవ్ కాటన్ మిల్లుకు వెళ్లారు. పత్తిని తూకం వేసిన సమయంలో రైతులకు అనుమానం రావడంతో యాజమాన్యాన్ని నిలదీశారు. మిల్లులో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పేందుకు పలువురు విలేకరులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న విలేకరులపై అదే సమయంలో అక్కడికి మద్యం సేవించి వచ్చిన కొండపాక పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు యాజమాన్యం తరపున వకాల్తాపుచ్చుకొని మాట్లాడడమే కాకుండా రైతులను, అక్కడికి వెళ్లిన జర్నలిస్టులను నోటికి వచ్చినట్లు బూతులు తిట్టాడు. జర్నలిస్టుల విధులను అడ్డుకోవడంతో పాటు ఇంటికి వెళుతున్న ఓ జర్నలిస్టును రోడ్డుపై ఆపి దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిపై కొండపాక మండలంలోని విలేకరులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సురేందర్ రావు పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి చేసిన సురేందర్ రావు పై పోలీసులు కేసు నమోదు చేశారు. జర్నలిస్టుపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న జర్నలిస్టు సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి మోసపోవద్దు



నవతెలంగాణ-చేర్యాల

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ప్రజలు మోసపోవద్దని చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్జకుంట గ్రామంలో పోలీస్ కళాబృందం కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా సీఐ లు సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మంచి చెడుల తో పాటు బాలికలు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గూర్చి ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు, ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు తదితర అంశాల పై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు కు సంబంధించిన వివరాలు, ఓటిపి తదితర నెంబర్లు ఎవరికీ తెలియపరచ కూడదన్నారు. వాట్సఅప్‌లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే ఎన్ సీ ఆర్ పీ పోర్టల్ (%ఉ్వఉ.ఉఎవతీఎతీఱవ.స్త్రశీజ.ఱఅ%) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధ మన్నారు.దీనితో పాటు టోల్ ఫ్రీ నెంబర్లు 1930, డయల్ 100, 112 లకు కాల్ తదితర అంశాల గూర్చి ఎల్ఈడి స్క్రీన్ వీడియో, ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఆన్లైన్లో లోన్ తీసుకొని ఇబ్బందులకు గురి కావద్దని,లోన్ తీసుకున్న తర్వాత లోను కట్టేటప్పుడు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ఎంతో మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుర్మ మమత- రాంరెడ్డి, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాతూరు గ్రామానికి గుర్రాల విజయ్(32) సోమవారం గౌరారంలో వివహానికి వెళ్ళి,బైక్ పై వస్తున్న తిరుగూ ప్రయాంలో పాతూరు మార్కెట్ వద్ద వెనుకనుండి వస్తున్న కారు డీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆర్వీఎం ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. పోస్టమాస్టు నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బార్య. వర్షిణి,నాలుగు నెలల కూతురు లక్షిత ఉంది.మంగళవారం స్వంత గ్రామమైన పాతూరు లో అంత్యక్రియలు నిర్వహించారు.

బాధిత కుంటుంబానికి ఆర్థిక సాయం

మండల పరిధిలోని పాతూరు గ్రామానికి గుర్రాల విజయ్(32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న మర్కుక్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి మృతుడి కుటుంబాని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అందించే రూ. 2,లక్షల భీమా ను మృతుడి కుటుంబానికి అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, మర్కుక్ మండల్ బీఆర్ఎస్ బి సి సెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు,గుర్రాల శ్రీను,భాస్కర్ కుమార్,శ్రీను భాస్కర్ మత్సకార్మిక సంఘము అధ్యక్షులు కనకయ్య,మర్కుక్ మండల్ బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు కైలాసం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కుమార్, మల్లేశ్ ,మహేందర్,గణేష్ బలరాం స్వామి బాను తదితరులున్నారు.

గజ్వేల్ నుంచే సీఎం కేసీఆర్ పోటీ

- లక్ష మెజార్టీతో గెలిపిస్తాం
- సీఎం సూచించిన బాటలో నడుస్తా
- ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

వచ్చే శాసనసభ సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి గజ్వేల్ నుంచే పోటీ చేస్తారని, అందులో ఎలాంటి అనుమానాలు లేవని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు గజ్వేల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడినుండే పోటీ చేయాలన్నారు. లక్ష మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించిన బాటలో నడుస్తామన్నారు. పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా క్షేత్రస్థాయిలో నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్తామన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల ప్రకారం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ -గజ్వేల్

గర్ల్స్‌హబ్‌లో చదువుతున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ రాయబోతున్న సంద ర్భంగా విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నరాం రాములు చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్స్ విద్యార్థులకు అందించారు. కార్యక్రమానికి ఎస్సి డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీరంతా కష్టపడి ఎగ్జామ్స్ బాగా రాయాలని అన్నారు. పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి కాలేజీకి మంచి రిజల్ట్ అందించాలని ఆమె చెప్పారు. రిజల్ట్ చూసిన తర్వాత మీ తల్లిదండ్రులు సంతోష పడాలని అన్నారు. కష్టపడితే సాధ్యం కానిది అంటూ ఏముండదని విద్యార్థులకు ధైర్యాన్ని ఆమె పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ లో మంచి రిజల్ట్స్ సంపాదించి ఉన్నతమైన అవకాశాలు పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్ రాములు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ జ్యోతి, బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్ట్ విచారకరం

నవతెలంగాణ-నంగునూరు

వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వై. యస్. షర్మిల అరెస్ట్ విచారకరమని వైయస్సార్ టీపీ మండల కన్వీనర్ ఎండి ఇమ్రాన్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ఢిల్లీలో జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న షర్మిలను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రాజెక్టు పేరు మార్చి రీడీజైన్ పేరుతో నిర్మిస్తున్న ప్రాజెక్టులో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు జరిగిన అవినీతి పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. షర్మిలను అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనిచేస్తున్న కేంద్ర, రాష్ట ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో క్షయ వ్యాధి నివారణ పై మంగళవారం వైద్య అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నిఖిత మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగ నిర్ధారణ చేసుకోవలన్నారు. 6 నుండి 8 మాసములు ఉచితముగా డాట్స్ పద్ధతిలో మందులు మింగినచో క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రములో వ్యాధి నిర్ధారణ తొలి దశలో తెలుసుకునేందుకు సి బి ఎన్ ఏ ఏ టీ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకొని క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ లకవత్ మానస సుభాష్,మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజని తిరుపతి రెడ్డి, సర్పంచ్ తరాల లత మహేందర్, టీబీ యూనిట్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ మహాదేవుని శివకుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి కె. సంపత్ కుమార్, సౌందర్య, ఆరోగ్య పర్యవేక్షకులు కనకయ్య ఆరోగ్య సహాయకులు కె. రవీందర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కంటి వెలుగు ను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ తరాల లతా మహేందర్ కలిసి ఎంపీపీ లకావత్ మానస సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ రజిని తిరుపతి రెడ్డి ని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరాల లత మహేందర్, ఉప సర్పంచ్ పొన్నాల లక్ష్మి , ఎంపీ ఓ సత్యనారాయణ ,డాక్టర్ నిఖిత, పంచాయతీ కార్యదర్శి శారద పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ - దౌల్తాబాద

మండల పరిధిలోని ముబారస్ పూర్, మామ షాపూర్ గ్రామంలో మంగళవారం స్థానిక సర్పంచ్ యాదగిరి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచులు యాదగిరి, స్వప్న ప్రారంభించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీపీ గంగాధరి సంధ్య రవీందర్ హాజరై అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగును కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించడం జరిగింది. కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె సూచించారు. గ్రామంలో ప్రజలంతా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఉచితంగా కంటి అద్దాలను, మందులను ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీ బోటుక తిరుపతి, లక్ష్మణ్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ఈ నెల 15 నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.సర్వేశ్వర్ రెడ్డి మంగళవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తోపాటు మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్ లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నేడు నిర్వహించే తెలుగు, హిందీ, సంస్కృతం, జనరల్ ఫౌండేషన్ కోర్స్ మొదటి సంవత్సరం పరీక్షలకు గాను ఈ మూడు కేంద్రాలలో 751 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రం లో ఒక ఏ ఎన్ ఎం తో పాటు మంచినీటి సౌకర్యం,టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8.30 కు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి వెళ్ళడానికి అనుమతి ఇస్తామని, పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. ఒక్క నిముషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు.

కొండపాక పాఠశాలలో స్వయం పాలన



నవతెలంగాణ కొండపాక

కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్స వం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించి స్వీయ అనుభవాలను పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిట్టి మాధురి, విద్యా కమిటీ చైర్మన్ బుద్ధి రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమాజసేవలో పాల్గొనాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలుగా ఎన్ భవాని. కలెక్టర్ గా బి. ప్రీతి, అడిషనల్ కలెక్టర్ గా టి అనూష,ఆర్ జె డి గా వై.సందీప్ డీఈఓ గా డి మానస, డిప్యూటీ ఈవో గా పి వివేక్. ఎంఈఓ గా ఆర్ శివ ప్రశాంత్ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, కనకయ్య, జలజ, బాలమల్లయ్య, నిర్మల, బిక్షపతిలు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-తొగుట

మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉంటుందని ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ 3 నెలల సాద రంగా జరిగే సమావేశం నిర్వహనలో బాగంగా నేడు సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ఎంపీటీ సీ లు,సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

ఘనంగా స్వయం పరిపాలన



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ఎంపీపీపాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ప్రధానోపాధ్యాయులుగా నష్ర , ఎంఈఓ గా సల్మాన్, డి ఈ ఓ గా కనకరాజు, పిఈటిగా సోను పాఠశాల అటెండర్ గా విజయ్ కుమార్ తదితరులు విధులు నిర్వహించారు. ప్రతిభ చాటిన వరలక్ష్మి, లోకేష్, నందినికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జ్యోతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఎం వాణి, టి శోభారాణి, పి విజయ, ఎస్ సుధాకర్,వి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.